



## కైలాస వాహనంపై.. ఆధిదంపతుల విహారం



**శ్రీశైలంప్రాజెక్టు, జనవరి13, ప్రభాతవార్త**

మకర సంక్రాంతి బ్రహ్మోత్సవాలు శ్రీశైలంలో అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. మూడవరోజు కైలాసవాహనంపై శ్రీస్వామిఅమ్మవార్లు విహరించారు. ఆలయంలోని అక్కమహ దేవి అలంకార మండపంలో స్వామి అమ్మవార్ల ఉత్సవమూర్తులను మేళతాళాల నడుమ తోడుకోనిని వచ్చి కైలాసవాహనంపై ఆశీనులను చేసారు. అనంతరం ఉత్సవమూర్తులకు ఉభయ దేవాలయాల ప్రదానర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కైలాసవాహనాధీశులైన స్వామిఅమ్మవార్లు ఊరేగింపుగా ఆలయ ద్వజస్థంభం వద్దకు తీసుకోనివచ్చి ప్రత్యేక హారతులు ఇచ్చారు. గంగధర మండపం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ ఉత్సవంలో కళాకారుల నృత్యాలు, డప్పు వాయిద్యాలు, తప్పేట్లు, కోలాటం పలు సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులకు అకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈఓ యం. శ్రీనివాసరావు దంపతులు, ఉభయదేవాలయాల అర్చకులు, వేదపండితులు తదితరలు పాల్గోన్నారు.



ప్రకృతిలో నూతనోత్తేజం..పరవసించే గ్రామీణం..

ముచ్చటగా మూడు రోజులు వేడుకలు..

పశు సంపదను గౌరవించుకునేందుకే కనుమ పండుగ..

గ్రామీణ నేపథ్యంతో ముడిపడిన అతి పెద్ద పండుగ..

నేడు సంక్రాంతి పర్వదినం..



# సంబరాల..సంక్రాంతి

**కోసిగి, ప్రభాతవార్త :**

తెలుగు లోగిళ్లలో వన్యపు సిరుల కాంతులు తెచ్చే సంక్రాంతి పర్వదినం వచ్చేసింది..మహిళలు ముంగిళ్లను రంగుల హరివిల్లులుగా ముగ్గులతో తీర్చిదిద్దే సంక్రాంతి లక్ష్మికి స్వాగతం పలికారు.. ఏ పండుగకు లేనంత విశిష్టత సంక్రాంతి పండుగకు ఉంది..వారం రోజుల ముందు నుంచే ఊరూ వాడా పండుగ శోభ సంతరించుకుంటుంది.. ఏడాది పొడవునా ఎన్ని పండుగలు వచ్చినా తెలుగు వారికి సందడి తెచ్చేది సంక్రాంతే.. ఆ రోజు తెలుగు వారి వాకిళ్లు కళకళలాడుతాయి..కల్లాపి చల్లిన ముంగిళ్లలో రంగు రంగుల రంగవళ్లులు, గొబ్బెమ్మలు, చిన్నారుల నుండి పెద్ద వారి వరకు గాలిపటాలను ఎగురవేసి సందడి చేస్తారు.. గ్రామీణ ప్రాంతాల్లో హరిదాసులు, పగటి వేషగాళ్లు సందడి చేస్తున్నారు. ఇళ్ల ముందు హరిదాసుల కీర్తనలు, గంగిరెద్దులాట, కళాకారుల వాయిద్యాలతో సంక్రాంతి శోభ నెలకొంది.. ఇవి మన జిల్లాలో తరతరాలుగా వస్తున్న సాంప్రదాయం..

తొలి పండుగకు అత్త వారింటికి వచ్చే కొత్త అల్లుళ్లతో గ్రామాలు సందడి నింపుకున్నాయి.. సంక్రాంతి పండుగకు పంటలు ఇళ్లకు చేరి కాగులు నిండుతాయి..పూరి గుడిసె ఉన్న రైతు కూడా ఆ రోజు పండుగను ఘనంగా జరుపుకుంటాడు. ప్రతి ఇళ్లు పచ్చని మామిడాకు తోరణాలతో కళకళలాడుతాయి.

**ఘనంగా భోగి పండుగ:**

మూడు రోజులు పెద్ద పండుగలో తొలిరోజు భోగి పండుగను మంగళవారం ఉత్సాహంగా జరుపుకున్నారు. వేకువనే లేచి ఇంటిల్లిపాది మంటలతో చలికాచుకున్నారు.

*"సంక్రాంతి అంటే కొత్త శోభ.. సంక్రాంతి అంటే కొత్త పంట..సంక్రాంతి అంటే భోగి మంటలు.. రంగవళ్లులు, గొబ్బెమ్మలు, గంగిరెద్దులు,హరిదాసుల కీర్తనలు, గాలిపటాలు, అరిసెలు.. చక్కినాలు వంటి పలు రకాల నోరూరించే వంటకాలు.. అంతేకాదు తగ్గేదేలే అంటూ పోటాపోటీగా కోడి పందెలు, దేశంలోని పలు రాష్ట్రాలు సహా తెలుగు ప్రజలు ఘనంగా జరుపుకునే పండుగ సంక్రాంతి.. అన్ని పండుగల్లా కాకుండా ఈ పండుగకు అనేక ప్రత్యేకతలు ఉన్నాయి.. వరుసగా మూడు రోజులు పాటు జరిగే వేడుకలను చూడాలంటే పల్లెల వైపు చూడాల్సిందే.. అందుకేఈ పండుగ సెలవులకు ఎక్కడెక్కడ నుంచో స్వస్థలాలకు చేరుకుంటారు.. ఇంటికి చేరే ధాన్య రాశులతో కళకళలాడే గుమ్మాల తోరణాలతోవిలసిల్లుతూ కొత్త కాంతిని తీసుకొచ్చేదే సంక్రాంతి"..*



## సంప్రదాయబద్ధంగా భోగి మంటలు

**శ్రీశైలంప్రాజెక్టు, జనవరి13, ప్రభాతవార్త**



శ్రీశైలక్షేత్రంలో సంస్కృతి సంప్రదాయ పరిరక్షణలో భాగంగా దేవస్థానం సోమవారం నాడు వేకువజామున భోగిమంటల కార్యక్రమాన్ని నిర్వహించింది. ప్రదాన ఆలయ మహాధ్వారం ఎదురుగా గంగాధర మండపం వద్ద ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో కార్యనిర్వహాణా దికారి యం. శ్రీనివాసరావు దంపతులు, శ్రీస్వామివారి ప్రధానార్చకులు హెచ్. వీరయ్య స్వామి, పలువురు అర్చకులు, స్వామివారి ఆలయ పర్యవేక్ష కులు హరినాయక్, తదితర సిబ్బంది పాల్గో న్నారు. కార్యక్రమంలో ముందుగా అర్చక స్వాములు, వేదపండితులు లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ సంకల్పాన్ని పఠించారు. అనంతరం సంప్రదాయబద్ధంగా పిడకలు, ఎండుగడ్డి, వంటచెరుకుని వేసి భోగిమంటలు వెయబడ్డాయి. సంక్రాంతి సందర్భంగా వేసే భోగిమంటలకు మన సంప్రదా యంలో ఎంతో విశిష్టత ఉంది. ఈ భోగిమంటలు వేయడం వలన దుష్టపీడలు విరగడై, అమంగళాలు తోలగి సకలశుబాలు కలుగుతాయని చెప్పబడుతోంది. ముఖ్యంగా మన సంస్కృతి సంప్రదాయాలపై అందరికి మరింత అవగాహన కల్పించాలనే భావతనతో ఏటా దేవస్థానం ఈ భోగిమంటల కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుంది.

### సామూహిక భోగిపండ్లు

**శ్రీశైలంప్రాజెక్టు, జనవరి13, ప్రభాతవార్త**



భోగిపండులను పురస్కరిరంచుకోని సోమవారంనాడు దేవస్థానం సామూహిక భోగిపండ్ల కార్యక్రమాన్ని నిర్వహించింది. అయిదు సంవత్సరాల వయస్సు వరకు ఽగల చిన్న పిల్లలకు ఈభోగిపండ్లు వేయబడ్డాయి. స్థానికులతో పాటు ఇతర ప్రాంతాల నుండి వచ్చిన యాత్రికుల చిన్నారులకు కూడా ఈ భోగిపండ ్లను పోయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్యనిర్వహాణాధికారి యం. శ్రీనివాస రావు, ఉభయ దేవాలయాల ప్రదానార్చ కులు, స్థానాచార్యులు (అధ్యాపక)సీనియర్ వేదపండితులు, పలు అర్చకస్వాములు, పలువురు సిబ్బంది పాల్గోన్నారు. ఈ సందర ్భంగా ఈఓ మాట్లాడుతూ గోబ్బెమ్మలు, గోబ్బిపాటలు, హరిదాసులు, చలిమంటలు మొదలైన వేడుకలతో సంక్రాంతి పండుగ తెలుగు సంప్రదాయాలతో ఎంతగానో ముడిపడిఉందన్నారు. చిన్నారులకు రేగుపండ్లు పోయడంలో పలు వైజ్ఞానిక అంశాలు కూడా యిమిడి ఉన్నాయన్నారు. కార్యక్రమంలో ముందుగా అర్చకస్వాములు, వేదపండితులు సంకల్పాన్ని పఠించారు. తరువాత సంప్రదాయాన్ని అనుసరించి గణపతి పూజ జరిపించ బడింది. ఈ భోగిపండ్లు వేయడం వల్ల పిల్లలకు పీడలు తోలగి, దృష్టిదోషాలు నశించి ఆయురారోగ్యాలు చేకూరుతాయని చెప్పబడుతోంది.

## మునగ చెట్లను నరికిన తోటను పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే జెడ్పీ చైర్మన్

**కొలిమిగుండ్ల, జనవరి13, ప్రభాతవార్త:**

కొలిమిగుండ్ల మండల పరిధిలోని చింతలాయిపల్లె గ్రామానికి చెందిన వైసీపీ నాయకుడు నీలం సంజీవ కుమార్‌రెడ్డికి సంబంధించిన 400 మునగ చెట్లను నరికి వేశారు. ఈ విషయాన్ని తెలుసుకున్న బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, కర్నూలు, నంద్యాల ఉమ్మడి జిల్లాల జెడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డిలు సోమవారం చింతలాయిపల్లె దగ్గరలోని మునగ తోటను పరిశీలించి తోట యజమాని నీలం సంజీవకుమార్‌రెడ్డిని ఓదార్చారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ టీడీపీ అరాచకాలు ఇలాగే కొనసాగితే సహించే ప్రసక్తేలేదని ఆయన హెచ్చరించారు. బనగానపల్లె నియోజకవర్గంలో ఫ్యాక్షన్ విష సంస్కృతికి మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డిని బీజం వేస్తున్నరన్నారు. ఈ చెట్లను నరికిన వారిని గుర్తించి కఠినంగా శిక్షించాలని పోలీసులను కోరారు. ఈ కార్యక్రమంలో వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులు బి. మహేశ్వరరెడ్డి, మండల వైసీపీ కన్వీనర్ అంబటి గురివిరెడ్డి, మండల ఉపాధ్యక్షులు కృష్ణారెడ్డి, అబ్దుల్లాపురం సర్పంచ్ నారాయణరెడ్డి, అంబటి చంద్రమోహన్‌రెడ్డి, ఇటిక్యాల నారాయణరెడ్డి, గొర్విమానుపల్లె జగన్ తదితర గ్రామాల వైసీపీ నాయకులు పాల్గొన్నారు.



## ఎద్దుల పందేలు నిర్వహించడం అభినందనీయం- ఎంఎల్ఏ



**జూపాడుబంగ్లా, జనవరి 13, ప్రభాతవార్త**

సాంప్రదాయబద్ధంగా ఎద్దుల పందేలను నిర్వహించడం అభినందనీయమని ఎమ్మెల్యే గిత్త జయసూర్య అన్నారు. మండలంలోని తరిగోపుల గ్రామంలో అనంత నాగేశ్వర స్వామి తిరుణాల సందర్భంగా సోమవారం రాష్ట్రస్థాయి బండలాగుడు పోటీలు నిర్వహించారు. ఈ పోటీలను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ వ్యవసాయదారుల మనోభావాలకు అనుగుణంగా ఎడ్ల పందేలను నిర్వహించడం హర్షనీయమన్నారు. పోటీలను గెలుపు ఓటములను స్ఫూర్తితో తీసుకోవాలన్నారు. రైతులకు ఎడ్లకు ఉన్న అవినాభావ సంబందాన్ని వివరించారు. పల్లె వాతావరణంలో పోటీలు నిర్వహించడం వల్ల ఐక్యత పెరుగుతుందన్నారు. భారత దేశ రైతాంగాన్కిఇ ప్రతీకకు చైతన్యంగా భావించే ఎద్దుల బలప్రదర్శనను ప్రతి ఒక్కరు తిలకించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నారాయణరెడ్డి, యువ నాయకుడు దొరబాబురెడ్డి, గిరీశ్వరరెడ్డి, వెంకటేశ్వర్లు, శ్రీరాములు, టిడిపి మండల కన్వీనర్ కడియం వెంకటేశ్వర్ల యాదవ్, మిడ్తూరు టిడిపి మండల కన్వీనర్ ఖాతా రమేష్‌రెడ్డి, మాజీ ఎంపిపి వీరం ప్రసాదరెడ్డి, నారాపురెడ్డి, పిక్కిలి శ్రీనివాసులు, రమణారెడ్డి, మోహన్‌రెడ్డి రవికాంత్, రవి కుమార్ యాదవ్, శంకర్ యాదవ్, సంపత్‌కుమార్ యాదవ్, వేణుగోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.






## యాగంటి శ్రీ ఉమామహేశ్వరస్వామి అమ్మవార్లకు పల్లకి సేవ

**బనగానపల్లె, జనవరి13, ప్రభాతవార్త:**

బనగానపల్లె మండలంలోని ప్రముఖ శైవక్షేత్రమైన యాగంటి శ్రీ ఉమా మహేశ్వరస్వామి అమ్మవార్లకు సోమ వారం సందర్భంగా ఆలయ ప్రాంగణంలో శాస్రోక్తంగా మరియు వైభవోపేతంగా పల్లకి మహోత్సవం నిర్వహించారు. ఈ మేరకు ప్రదోషకాల ప్రత్యేక పూజల అనంతరం స్వామిఅమ్మవార్ల ఉత్సవమూ ర్తులను అందంగా అలంకరించి పల్లకి నందు కూర్చుండజేసి నందిమండపంలో వేంచేపుచేసి ప్రత్యేక పూజల అనంతరం ఆలయ ప్రాంగణంలో పల్లకి మహోత్స వాన్ని ఘనంగా నిర్వహించారు. పల్లకి సేవ అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలను భక్తులకు అర్చకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వ హణాధికారి బి. చంద్రుడు, పాతపాడు సర్పంచ్ బెడదల మహేశ్వం`రెడ్డి, ఆలయ అర్చకులు మహేష్ శర్మ, సత్యనారాయణ శర్మ, లోకనాథ్ శర్మ, చిన్నా, దేవుడు, రాఘవేంద్ర శర్మ, ప్రవీణ్ శర్మ, ఆలయ సిబ్బంది రమేష్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.













## మహిళ అదృశ్య కేసును త్వరగా చేధించమని కలెక్టర్‌కు మొర

**కరూ ్నలు అర్బన్, జనవరి 13, ప్రభాతవార్తః**

కల్లూరు మండలం నాయకల్లు గ్రామంలో జనవరి 1న వివాహిత మహిళ భారతి, శ్రీలక్ష్మీ భర్త రవికుమార్ కనిపించడం లేదు. భారతి కాలువలో దూకి ఆత్మహత్య చేసుకుందని పోలీసులు చెబుతున్నారని ఈవిషయంపై ఉలిందకొండ పోలీసులు నిర్లక్ష్యంగా వ్యవహారిస్తున్నారని ఈవిషయాన్ని త్వరగా పరిష్కరించాల్సిందిగా జిల్లా కలెక్టరు రంజిత్ బాషాకు భారతి అండ్ లక్ష్మీ తల్లిదండ్రులు ప్రజా సంఘాల నాయకులు మొరపెడుతూ వినతిపత్రం అందించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కాలువలోపడి మృతిచెందిన భారతి శవాన్ని గానీ ఎలాంటి అధారాలు కానీ పోలీసులు ఇంతవరకు సేకరించలేదన్నారు. ఉలిందకొండ పోలీసులు బాధితుల స్టేట్మెంట్ గానీ, ప్రజా సంఘాల సూచనలను పరిగణలోకి తీసుకోకుండా ఏకపక్షంగా



వ్యవహారిస్తు నిర్లక్ష్యంగా వ్యవహారిస్తు కేసును నీరుగార్చే ప్రయత్నం చేస్తున్నారని వాపోయారు. గ్రామస్థులు, ప్రజా సంఘాల అందరి ఆరోపణ జనవరి 1న కనిపించకుండా పోయిన భారతి తల్లిదండ్రులు ఈరోజు వరకు ఉలిందకొండ స్టేషన్ దగ్గర ఉన్నా వారికి సరైన సమాధానం పోలీసులు, అధికారులు ఇవ్వడం లేదన్నారు. మహిళలపై లైంగిక దాడులు జరిగినా పోలీసులు మాత్రం నిమ్మకునీరెత్తినట్లు వ్యవహారిస్తు నేరాలు అరికట్టడంతో విఫలమయ్యారని ప్రజా సంఘాల నాయకులు కలెక్టర్‌కు తెలిపారు. భారతి అదృశ్య కేసును మహిళా పోలీస్ ఉన్నతాధికారులతో విచారణ చేసి వాస్తవాలను బహిర్గతం చేయాలని కలెక్టర్‌కు విన్నవించారు.



## సంబరాల సంక్రాంతి..

(మొదటి పేజీ తరువాయి ) :

మూడు రోజులు పెద్ద పండుగలో తొలిరోజు భోగి పండుగను మంగళవారం ఉత్సహంగా జరుపుకున్నారు. వేకువనే లేచి ఇంటిళ్లపాది మంటలతో చలికాచుకున్నారు..

**నేడు మకర సంక్రాంతి:-** సంక్రాంతి గురించి వివరంగా తెలుసుకోవాలంటే 'సం' అంటే అధికమైన అని అర్థం.'క్రాంతి' అంటే అభ్యుదయం అని అర్థం వస్తుందని జ్యోతిష్యులు తెలుపుతున్నారు..అంటే అత్యధికమైన అభ్యుదయం అని అర్థం..నిజానికి ఎన్నో సంక్రాంతులు హిందూ సంప్రదాయంలో ఉన్నాయి.అయితే సౌరమాన సంక్రాంతే ఖగోళ విజ్ఞాన ప్రశస్తమైంది..సూర్యుడు ఒక్కొక్క నెలలో ఒక్కొక్క రాశిలో ఉంటాడు. అలా ధనుస్సురాశి నుంచి మకరరాశి లోకి ప్రవేశించే సమయమే మకర సంక్రమణం.దీనినే సంక్రాంతి పండుగ అంటారు. దీంతో దక్షిణాయనం ముగిసి ఉత్తరాయణ పుణ్యకాలం మొదలవుతుంది..దక్షిణాయణంలో ప్రజలు వానలు, చలి వంటి ప్రకృతి ఒడిదుడుకులకు ఇబ్బంది పడుతారు..కానీ ఉత్తరాయణంలో వానలు తగ్గి, చలి, ఎండ కలసిన ఆనందమైన వాతావరణం ఏర్పడుతుంది. దీంతో ప్రకృతిలో నూతనోత్తేజం కనిపిస్తుంది. ఉత్తరాయణం దేవతలకు పగటి కాలం అని, అందుకే ఆ సమయంలో యజ్ఞ, యాగాలు చేయడం మంచిదని పండితులు తెలుపుతున్నారు.. అందుకు కురుక్షేత్ర యుద్దంలో అంబులతో మరణ స్థితిలో ఉన్న భీష్ముడు తన మరణం మకర సంక్రాంతి ఉత్తరాయణం వరకు జీవించేలా అంపశయ్యపై ఉండేలా వరం తీసుకుని ఉత్తరాయణం ప్రారంభంలోనే మరణించాడని భారతంలో ఉన్నట్లు చెప్పుతున్నారు..మకర సంక్రాంతి రోజున పల్లెల్లో నెలకొనే సందడిని మాటల్లో చెప్పలేం. పల్లెపడుచులు అందమైన ముగ్గులను దిద్ది ఆవుపేడతో చేసిన గొబ్బెమ్మలను పెడతారు. వాటిపై మందార, బంతిపూలు ఉంచి పసుపు, కుంకుమలతో అలంకరిస్తారు.

**పశుసంపదను గౌరవించుకునేందుకే కనుమ పండుగ:-** సంక్రాంతి మరుసటి రోజున కనుమ పండుగను పశువులతో కలసి చేసుకుంటారు..ప్రకృతి దేవుడైన సూర్యనారాయణుని ఆరాధించి, పొంగళ్ల పొంగించి, పశువులకు స్నానాలు చేయించి రంగులు, పూలతో అలంకరించి పూజిస్తారు..ఏడాది పాటు రైతు తన కష్టసుఖాల్లో పాలుపంచుకునే పశువులను పూజించేందుకు రైతులు ఎంతో ఇష్టపడతారు..కనుమ రోజు వీటిని సింగారించుకుంటారు..పశువులను అలంకరించాక ఆవుల దొడ్లకు పూజ చేసి తోరణాలు కడుతారు. అదే విధంగా గ్రామంలోని గంగరాతి వద్దకు తీసుకెళ్లి ప్రత్యేక పూజలు చేస్తారు. వీటిని గంగరాతి చుట్టూ మెరవణి చేసాక కొత్త వరిగడ్డి, ఉలవ పొట్టు మేతగా పెడతారు. అంతేకాక గ్రామంలో వీటికి పరుగు పందేలు నిర్వహిస్తారు..

## 15 ఏళ్లుగా ఎమ్మెల్యే బుడ్డా అడుగుజాడల్లో ప్రజాసేవ..

**ఆత్మకూరు పట్టణ టిడిపి మైనార్టీ నాయకుడు నబీ రసూల్**



**ఆత్మకూరు, జనవరి 13 ( ప్రభాత వార్త ) :** రాయలసీమ రాజకీయాల్లో నంద్యాల జిల్లా రాజకీయాలు ఎప్పటికీ ప్రత్యేకమే.. మొదటి నుంచి ఫ్యాక్షన్ నేపథ్యంలో నడిచిన రాజకీయాల్లో తొలిసారిగా శ్రీశైలం నియోజకవర్గంలో రాజకీయ అరంగేట్రం చేసిన బుడ్డా రాజశేఖర రెడ్డి రాజకీయ ప్రస్థానం ప్రత్యేకం. ఫ్యాక్షన్ నేపథ్యాన్ని పక్కన పెట్టి ప్రజా శ్రేయస్సు కోసం నడిచిన ఏకైక నాయకుడు బుడ్డా రాజశేఖర రెడ్డి. తొలినాళ్ళలో అలాంటి నాయకుడి వెంట అనేకమంది యువత ఆయన భావజాలం నచ్చి వెంట నేటికీ నడుస్తున్నారు. అలాంటి వారిలో ఆత్మకూరు పట్టణానికి చెందిన ప్రముఖ మైనార్టీ నాయకుడు కట్టుబడి నబీ రసూల్ ఒకరు. ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి రాజకీయాల్లో అడుగు పెట్టినప్పటి అప్పటి నుంచి నేటి వరకు ఆయన మాటే బాటగా ప్రజా జీవితంలో ముందుకు నడుస్తున్నారు. రెండు పర్యాయాలు ఎన్నికల్లో ఓటమి చెందిన ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా నాటి అధికార పార్టీపై ఉద్యమ బాట పట్టారు. మొదటి సారి ఎమ్మెల్యేగా బుడ్డా రాజశేఖర రెడ్డి గారు గెలిచినప్పుడు ఆత్మకూరు పట్టణంలో తన పరిధిలోని 11 వ వార్డుల్లో అనేక సంక్షేమ పథకాలు ప్రజలకు అందజేయడమే కాకుండా.. సుదీర్ఘ కాలంగా 11వ వార్డులో నెలకొన్న సమస్యల పరిష్కారానికి చొరవ చూపారు. గత వైసీపీ పాలనలో నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా సైకో పోవాలి సైకిల్ రావాలి, బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ, బాబు సూపర్ సిక్స్ తదితర కార్యక్రమాలను ఇంటింటికీ తీసుకెళ్ళి తెలుగుదేశం పార్టీ బలోపేతానికి కృషి చేశారు. రెండు దశాబ్దాల తరువాత శ్రీశైలం గడ్డపై తెలుగుదేశం పార్టీ జెండా ఎగుర వేసిన ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి గారి ఆశీస్సులతో నేటి ఎన్డీయే కూటమి ప్రభుత్వంలో ఆత్మకూరు మునిసిపాలిటి 11వ వార్డు అభివృద్ధికి, మైనార్టీల సంక్షేమమే కృషి చేస్తానని కట్టుబడి నబీ రసూల్ పేర్కొన్నారు. ఎమ్మెల్యే బుడ్డా రాజన్న అడుగుజాడల్లో నడిచి ఆత్మకూరు అభివృద్దే లక్ష్యంగా పని చేసేందుకు ప్రతి ఒక్కరూ సంసిద్ధం కావాలని ఈసందర్భంగా ఆయన పిలుపునచ్చారు.

## అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు



**ఆళ్లగడ్డ, జనవరి 13, ప్రభాతవార్త:** ఆళ్లగడ్డ సర్కిల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో సంక్రాంతి పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలని ఆళ్లగడ్డ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ చిరంజీవి తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ సంక్రాంతి పండుగను పురస్కరించుకొని కోడిపందాలు, పేకాట జూదాలు తదితర అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సంక్రాంతి పండుగను కుటుంబంతో, బంధువులతో మిత్రులతో ప్రజలందరు సంతోషంగా జరుపుకోవాలని ఆయన తెలిపారు.

## ఉన్నత విద్యావంతులను అందించిన పగిడ్యాల జిల్లాపరిషత్ పాఠశాల



**పగిడ్యాల, జనవరి 13,ప్రభాతవార్త :** పగిడ్యాల జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల ఎంతో మంది ఉన్నత విద్యావంతులను అధించిందనీ, ఉపాధ్యాయుల నాటి క్రమశిక్షణ, విద్యాబోధన వల్ల ఉన్నతస్థాయిలోకి వచ్చామనీ పూర్వపు విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనంలో తమ అభిప్రాయాలను వెల్లడించారు. స్థానిక పగిడ్యాల జెడ్పీపాఠశాలలో 2007-2008 విద్యాసంత్సరంలో 10వ తరగతి చదివిన పూర్వపు విద్యార్థుల ఆత్మీయసమ్మేళనం రాంబాబు, లింగస్వామి, ఉమర్‌భాష అధ్వర్యంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.మధుసూధనరావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా బూన్‌దొడ్డి హెచ్‌ఎం నిర్మల వసంతకుమారి మాట్లాడుతూ పగిడ్యాల జెడ్పీపాఠశాలలో గతంలో చదివిన విద్యార్థులు ఎదోఒక రంగంలో స్థిరపడటం చాలా సంతోషమన్నారు. 16సంవత్సరాలైనా మరిచిపోకుండా ప్రేమాభిమానంతో సన్మానం చేయడం మరిచిపోలేమన్నారు. విలువలు సంస్కారం చదువుకోవడం వల్ల వస్తుందనీ, తమ పిల్లలకునైతిక విలువలు, సంస్కారం నేర్పించాలనీ సూచించారు. బిసీ సంక్షేమ వసతిగృహం అధికారి మహేష్ మాట్లాడుతూ ఇదేపాఠశాలలో చదువుకున్నాననీ, విద్యావాలంటరి ఉపాధ్యాయుడిగా పనిచేశాను, ఈవేధికమీద ఉన్న గురువులు బోధించిన విద్య క్రమశిక్షణ వల్ల తాను సంక్షేమ వసతి గృహం అధికారిగా కొనసాగడంలోనే తృప్తివుందన్నారు. కండెక్టర్ రామచంద్రుడు మాట్లాడుతూ ఇదేపాఠశాలలో 6,7తరగతలు చదివాననీ, అనంతరం శ్రీశైలం గురుకుల పాఠశాలలో చదివి, డిగ్రీ, ఎంఏ,ఇంగ్లీషు బిఈడీచేశాననీ ఇదే పాఠశాలలో వాలంటరి టీచర్‌గా పనిచేశానన్నారు. టీచర్‌గా ఉద్యోగం కోసం ప్రయత్నం చేసినా రాకపోవడంతో ఆర్‌టిసిలో కండెక్టర్‌గా పనిచేస్తున్నానన్నారు. విశ్రాంతప్రధానోపాధ్యాయులు మునీశ్వరయ్య తెలుగు పంతులుకావడంతో పద్యం ద్వారా జీవితవిశేషాలను వ్యక్తీకరించడంతో పూర్వపు విద్యార్థులు పులకించిపోయారు. రచయిత గుంపుల వెంకటేశ్వర్లు తన కవిత్వంతో పూర్వపు విద్యార్థులను ఆకట్టుకున్నారు. మదునాయుడు, నిర్మలవసంతకుమారి, క్రీడాశ్రీ తోకల పీతాంబరెడ్డిపై వినిపిచిన కవితలకు మంచి స్పందనలభించింది. రాంబాబు, లింగస్వామి ఉమర్‌బాష మాట్లాడుతూ గురువులు క్రమశిక్షణ వారి విద్యాబోధన వలన ఈస్థాయిలో ఉన్నామనీ వారి రుణంతీవితంలో తీర్చుకోలేమన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.మధుసూధనరావు అధ్యక్షతన విశ్రాంత ప్రధానోపాధ్యాయులు మునీశ్వరావు, బురాన్‌దొడ్డి హెచ్‌ఎం నిర్మలావసంతకుమారి, ఆర్ఈ వెంకటేశ్వర్లు, హిందిపండిట్ ఇంద్రాణి జి.వెంకటేశ్వర్లు, గొనెగండ్ల హెచ్‌ఎం అరుణ, పిఈటి తిరుపతయ్య, రామచంద్రుడు, మహేష్, తొకల పీతాంబరెడ్డి, రమణారావు, రఫీ, నాగమదునాయుడు, గుంపుల వెంకటేశ్వర్లును పూర్వపు విద్యార్థులు దుశ్శాలువాలతో పూలమాలువేసి మెమెంటోలు అందజేసి ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో పూర్వపు విద్యార్థులు లింగస్వామి, రాంబాబు, తేజపుష్ప, దుర్గ, ఉమర్‌భాష,అసన్, నారాయణ, పూర్వపు విద్యార్థినీలు పాల్గొన్నారు. పూర్వపు విద్యార్థిని దుర్గ వేసిన నృత్యం అందరిని అలరించింది. పులువు అభినందించారు.

## బయటపడుతున్న సంగమేశ్వర గర్భాలయ శిఖరానికి ప్రత్యేక పూజలు



**కొత్తపల్లె, జనవరి 13, ప్రభాతవార్త:** కృష్ణా జలాలు తగ్గుముఖం పట్టడంతో బయటపడుతున్న సంగమేశ్వర గర్భాలయ శిఖరానికి ఆలయ పురోహితులు తెలకపల్లి రఘురామశర్మ సోమవారం సంక్రాంతి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీశైల జలాశయ నీటిమట్టం క్రమేపి తగ్గుతూ 857.70 అడుగులకు చేరుకోవడంతో ఆలయ శిఖర పైభాగం ఏడు అడుగుల మేర బయటపడింది. బోటులో ఆలయ పురోహితులు అక్కడికి చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## అసాంఘీక కార్యకలాపాలపై డ్రోన్లతో నిఘా



**కొత్తపల్లె, జనవరి 13, ప్రభాతవార్త:** బహిరంగ ప్రదేశాల్లో అసాంఘీక కార్యకలాపాలపై డ్రోన్లతో నిఘా వేశామని చట్టాలను అతిక్రమిస్తే చర్యలు తప్పవని కొత్తపల్లె ఎస్ఐ కేశవ హెచ్చరించారు. ఆయన సోమవారం కొత్తపల్లె పోలీస్‌స్టేషన్ గ్రామ శివారులో డ్రోన్ కెమెరాను వినియోగించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్తపల్లె గ్రామ శివారుల్లో నేరాల నియంత్రణకు పోలీస్ యంత్రాంగం పకడ్బందిగా చర్యలు చేపట్టిందన్నారు. శివారు ప్రాంతాల్లో చట్ట వ్యతిరేక, అసాంఘీక కార్యకలాపాలు బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం వంటి వాటికి అడ్డుకట్ట వేసేందుకు డ్రోన్ కెమెరాలను వినియోగించడం జరిగిందన్నారు. సంక్రాంతి సందర్భంగా మండల కేంద్రం కొత్తపల్లెలో శ్రీతాండవ మల్లేశ్వరస్వామి తిరునాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మండలంలో ఎలాంటి జూదాలు, పందెలు జరగకూడదన్నారు. చట్టవ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రస్తుతం జరుగుతున్న సైబర్‌నేరాలపై రోడ్డు సేఫ్టి గురించి అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో పోలీస్ సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## సంక్రాంతి పండుగను ప్రజలందరు సంతోషంగా జరుపుకోవాలి..!

**:- వైకుంఠం శివప్రసాద్,జ్యోతి దంపతులు**



**ఆలూరు,జనవరి 13,ప్రభాతవార్త:** సంక్రాంతి పండుగను ఆలూరు నియోజకవర్గ ప్రజలందరు సుఖసంతోషాలతో సంతోషంగా జరుపుకోవాలని తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వైకుంఠం శివప్రసాద్,జ్యోతి దంపతులు అన్నారు. సోమవారం వారు మాట్లాడుతూ ముందుగా మీకు,మీ కుటుంబ సభ్యులకు భోగి,సంక్రాంతి,కనుమ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. సంక్రాంతి పండుగ పండుగకు దూర ప్రాంతాల నుంచి బైక్ లేదా కార్లలో తమ ఊర్లకు వచ్చేవారు పండుగను మీ కుటుంబ సభ్యులతో సంతోషంగా జరుపుకుని తిరిగి మీ ప్రాంతాలకు జాగ్రత్తగా వెళ్లాలని సూచించారు. మీ కోసం మీ ఇంటి వద్ద మీ తల్లిదండ్రులు,అన్నదమ్ములు,అక్కచెల్లెళ్లు,భార్య పిల్లలు, బంధు మిత్రులు ఎదురుచూస్తుంటారని కావున బైక్‌పై వెళ్లే వారు హెల్మెట్,కారులో వెళ్లే వారు సీటు బెల్ట్ ధరించాలన్నారు. పండుగ ప్రతి ఏడాది వస్తుందని కానీ ప్రాణం పోతే మాత్రం తిరిగి రాదని కావున ప్రయాణంలో జాగ్రత్తలు పాటించాలన్నారు.

## నేడు శ్రీనందీశ్వర,శ్రీకాశీశ్వరస్వామివార్ల సంక్రాంతి తిరుణాల

**పగిడ్యాల, జనవరి 13,ప్రభాతవార్త :** స్వస్తిశాలివాహన శకవర్షంబులు 1942అగునేటి స్వస్తిశ్రీ చాంద్రామానేన శ్రీమత్ శ్రీక్రోదినామసంవత్సరం శ్రీఅన్నపూర్ణ సమేత కాశీవిశ్వేశ్వరస్వామివార్ల తిరుణాల ఏర్పాట్లు పూర్తి చేసినట్లు దేవాలయ ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. సోమవారం వారు మాట్లాడుతూ 14న మంగళవారం ఉదయం శ్రీఅన్నపూర్ణ కాశీవిశ్వేశ్వరస్వామి వారల కళ్యాణం రాత్రి 12.05 నిముషాలకు కన్యాలగ్నం వివాహం అనంతరం నందివాహనములపై ప్రభోత్సవం.15వతేదీ విదియ బుధవారం శ్రీఅన్నపూర్ణసమేత కాశీవిశ్వేవ్వరస్వామివారల రథోత్సవం సాయంత్రం 5.30గంటల నుండి రాత్రి 7గంటలవరకు జరుగుతుందన్నారు. 16వతేదీ గురువారం స్వామివారి పారువేట, 17వతేదీ శుక్రవారం స్వామివారి సమక్షంలో ఉదయం 9గంటలకు పారువేట పద్యములు జరుగుతాయనీ గ్రామంలో ఊరేగింపు, వసంతోత్సవ కార్యక్రమము జరుగుతుందనీ సాయంత్రం కోనేటి స్నానం గ్రామంలో పల్లకి ఉత్సవం తిరుణాల కార్యక్రమాలు వుంటాయనీ ప్రజలందరు పాల్గొని స్వామివారల కృపకు పాత్రులు కాగలరనీ దేవాలయ ఉత్సవ కమిటీ సభ్యులు కోరారు.

## భోగి మంటల్లో విద్యుత్ బిల్లులు వేసి నిరసన

**ఆదోని,జనవరి 13,ప్రభాతవార్త:** సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో విద్యుత్ చార్జీల భారాలు,ఒప్పందాలకు వ్యతిరేకంగా సోమవారం మండలంలోని పాండవగల్లు,కొత్తూరు,దొడ్డనకేరి, అరెకల్లు గ్రామాల్లో భోగిమంటల్లో బిల్లులు వేసి నాయకులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి లింగన్న,కార్యదర్శివర్గ సభ్యులు రామాంజినేయులు మాట్లాడుతూ రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఎలాంటి కరెంటు చార్జీలు పెంచమని,చార్జీలు యధావిధిగా కొనసాగిస్తామని ఇచ్చిన మాటను తప్పారని,మళ్లీ భారం వేయడానికి ప్రజాప్రాయ సేకరణ చేపట్టారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు అయ్యప్ప,పాండురంగ,కె మునిస్వామి,శాఖ కార్యదర్శులు ఎస్ అనిఫ్,కర్ణ,సభ్యులు కృష్ణ,భీమా,తాయన్న,హనుమంతరెడ్డి,కె హనుమంతురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పెద్దకడుబూరు సహకార సంఘం అధ్యక్షులుగా మీసేవ అంజినేయులు..!

**:- డైరెక్టర్లుగా ఎంజి నరసన్న,కలగట్ల లక్ష్మన్న,నాగరాజు..?**



**పెద్దకడుబూరు,జనవరి 13,ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ సహకార పరపతి సంఘంలో అధ్యక్ష,డైరెక్టర్లను నామినేటెడ్ పోస్టుల ద్వారా భర్తీ చేసేందుకు కసరత్తు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇందులో భాగంగా మంత్రాలయం ఇంచార్జ్ రాఘవేంద్రరెడ్డి,టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంత్‌రెడ్డి ఆదేశాల మేరకు పెద్దకడుబూరు గ్రామానికి చెందిన టిడిపి నాయకులు మీసేవ అంజినేయులు సహకార సంఘం అధ్యక్ష పోస్టుకు దరఖాస్తు వేయగా చిన్నకడుబూరు గ్రామానికి చెందిన ఎంజి నరసన్న,కలగట్ల లక్ష్మన్న,పెద్దకడుబూరు టైలర్ నాగరాజులు డైరెక్టర్లకు దరఖాస్తు చేసుకున్నారు. వీటిని నామినేట్ ప్రక్రియ ద్వారా ఏకగ్రీవంగా ఎన్నుకునే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. సంక్రాంతి పండుగ తర్వాత వీరిపేర్లను ప్రభుత్వం అధికారికంగా ప్రకటించే అవకాశం ఉందని గ్రామంలో పలువురు చర్చించుకుంటున్నారు. నామినేటెడ్ పోస్టుల ద్వారా కానీ ఎన్నికల ద్వారా కానీ ప్రభుత్వం ఎలా ఆదేశిస్తే అలా ఎన్నికల ప్రక్రియను పూర్తి చేసేందుకు సహకార సంఘం అధికారులు సిద్దమైనట్లు సమాచారం.

## అంతరాష్ట్రస్థాయి న్యూక్యాటగిరి వృషభరాజముల బల ప్రదర్శనపోటీలు

**పగిడ్యాల, జనవరి 13,ప్రభాతవార్త :** నంద్యాల జిల్లా పగిడ్యాల మండలం పడమర ప్రాతకోటలో శ్రీఅన్నపూర్ణ కాశీవిశ్వేశ్వర, నందీశ్వరస్వామివారల తిరుణాల సందర్భంగా 15వతేదీ బుధవారం ఉదయం 10గంటలకు అంతరాష్ట్ర న్యూక్యాటగిరి వృషభరాజముల బలప్రదర్శన పోటీలు నిర్వహించడం జరుగుతుందనీ ఆర్గనైజర్లు తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం వారు మాట్లాడుతూ ఈపోటీల పాల్గొన దలచిన వృషభరాజముల యజమానులు ముందుగా రూ. 600లు ప్రవేశరుసుము చెల్లించి తమ పేర్లను నమోదు చేసుకోవాలనీ తెలిపారు. మొదటి బహుమతి దాత: నంద్యాల ఎంపి డాక్టర్ బైరెడ్డి శబరి రూ.50000లు, రెండవ బహుమతి దాత : టిడిపి రాష్ట్రకార్యనిర్వహకార్యదర్శి డాక్టర్ కాకరవాడ చిన్న వెంకటస్వామి, కర్నూలు చందన గ్రీన్‌సిటి కోటకొండ రవికుమార్ రూ. 30,000 మూడవ బహుమతి దాత: నందికొట్కూరు పంచముఖ ట్రేడర్ మాకం రమేష్ రూ.20,000లు, నాల్గవ బహుమతి దాత: విశాంత్ర వ్యవసాయ సహాయ సంచాలకులు చెరుకూరి అశోకరత్నం (అశోక్‌గ్యాస్ ఏజెన్సీ) 10,000లు, ఐదవ బహుమతి దాత : ప్రాతకోట మొల్ల రహంతుల్లా రూ.5,000లు నగదు బహుమతి అందజేయడం జరుగుతుందనీ ఆర్గనైజర్లు దండువారి రామనాయుడు, మిద్దె మునిస్వామి, అల్లిహుసేన్, యర్రం అమరనాథ్‌రెడ్డి, పులికంటి లక్ష్మన్న, హమాలి స్వాములు తెలిపారు.

## డా.మంద జగన్నాథం మరణం బాధకరం

**-మాజీ మంత్రి మూలింటి మారెప్ప**



**కర్నూలు హాస్పిటల్, జనవరి 13, ప్రభాతవార్త:** డాక్టర్ మంద జగన్నాథం మరణం బాధకరమని మాజీ మంత్రి మూలింటి మారెప్ప పేర్కొన్నారు. నాలుగుసార్లు పార్లమెంటు సభ్యుడిగా, ఉమ్మడి రాష్ట్రాలకు స్పెషల్ రెఫరెస్టుగా ఢిల్లీలో ఎన్నోసేవలు చేసినటువంటి మహానుభావుడు 25 సంవత్సరాల రాజకీయ చరిత్రలో మచ్చలేని నాయకుడు, నిజాయితీపరుడు బెస్ట్ పార్లమెంటరియన్‌గా, ఒక దళిత నాయకుడు స్పెషలిస్టు డాక్టర్‌గా చేసి రాజకీయ జీవితంలో ఎన్టీఆర్ పిలుపుమేరకు 1996లో తెలుగుదేశం పార్టీలో చేరి మూడు సారు ఎంపీగా, ఒకసారి కాంగ్రెస్ ఎంపీగా గెలిచిన డా.జగన్నాథం మాలాంటి వ్యక్తులకు ఆదర్శంగా నిలిచినటువంటి ఆయన మరణం బాధకరంగా ఉందన్నారు. ఆయన ఆత్మకు శాంతికలగాలని కుటుంబానికి ప్రగాఢసానుభూతి తెలిపారు.

## శ్రీ చౌడేశ్వరిదేవికి వైభవంగా పల్లకి మహోత్సవం



**బనగానపల్లెరూరల్,జనవరి13, ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలోని నందవరం గ్రామంలో వెలిసిన శ్రీ చౌడేశ్వరిదేవి ఆలయంలో సోమవారం పౌర్ణమిని పురస్కరించుకుని వేకువజామునే గర్భాలయంలో కొలువుదీరిన అమ్మవారి మూలవిరాట్‌కు ఆలయ అర్చకులు నిర్వహించారు.అనంతరం యాగశాల నందు చండీహోమం ఆలయ కార్యనిర్వహణాధికారిణి జి.కామేశ్వరమ్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం సాయం కాలం అమ్మవారి ఉత్సవమూర్తికి విశేష అలంకరణచేసి ఆలయ ప్రాంగణంలో శాస్త్రోక్తంగా మరియు వైభవోపేతంగా పల్లకి సేవను నిర్వహించారు. అలాగే సహస్ర దీపాలంకరణ సేవ అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో కామేశ్వరమ్మ, ఆలయ అర్చకులు, పెద్దఎత్తున భక్తులు,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## సమీప గ్రామాల ప్రజలు స్వాములవారిని భక్తిశ్రద్దలతో దర్శించుకోవాలి

**- నందికొట్కూరు రూరల్ సిఐ సుబ్రమణ్యం**




**పగిడ్యాల, జనవరి 13,ప్రభాతవార్త :** నంద్యాల జిల్లా పగిడ్యాల మండం తూర్పు ప్రాతకోట వెలసిన శ్రీగంగా పార్వతిసమేత నాగేశ్వరస్వామి, పడమర ప్రాతకోటలో వెలసిన శ్రీఅన్నపూర్ణ నందీశ్వర కాశీశ్వర స్వాముల వారి తిరుణాల సందర్భంగా నంద్యాల జిల్లా ఎప్పీ ఆదిరాజుసింగ్ రాణా, ఆత్మకూరు డిఎస్పీ రామాంజినాయక్ ఆదేశాలమేరకు ముచ్చుమర్రి ఎస్ఐ శరత్‌కుమార్‌రెడ్డి, మిడుతూరు ఎస్ఐ ఓబులేసు, బ్రాహ్మణకొట్కూరు ఎస్ తిరుపాలు తోపాటు 40మంది పోలీసు సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేసినట్లు నందికొట్కూరు రూరల్ సిఐ టి. సుబ్రమణ్యం తెలిపారు. సోమవారం సాయంత్రం సిఐ సుబ్రమణ్యం విలేఖరులతో మాట్లాడుతూ తూర్పు ప్రాతకోట, పదరమ ప్రాతకోట గ్రామాలలో జరుగనున్న సంక్రాంతి తిరుణాల సందర్భంగా కోడిపందెలు, గ్యామ్లింగ్, ఆర్కెస్ట్రాద్వారా అసభ్యమకరమైన నృత్యాలు నిషేదమన్నారు. సమీప గ్రామాల ప్రజలు తిరుణాలలో స్వాములవారిని భక్తి శ్రద్దలతో దర్శించుకోవాలన్నారు. వాహనదారులకు ప్రత్యేకంగా స్థలం కేటాయించడం జరిగిందన్నారు. మహిళలు తిరుణాల సందర్భంగా స్వామివారల దర్శనం కోసం వస్త్రానే వారి పట్ల మర్యాదగా వ్యవహరించాలనీ అసభ్యంగా ప్రవర్తిస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. తిరుణాల సందర్భంగా ప్రత్యేక పోలీస్ నిఘా విభాగం ఏర్పాటు చేశామనీ ఎక్కడ ఏమి జరిగినా తమకు క్షణాలలో తెలిసిపోతుందన్నారు. చిన్న పిల్ల పట్ల తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్దతీసుకోవాలనీ, పోలీస్ అవుట్‌పోస్టు ఏర్పాటు చేశామనీ, సమస్యవుంటే ఫోన్ చేయాలనీ నందికొట్కూరు రూరల్ సిఐ టి.సుబ్రమణ్యం కోరారు.

## శ్రీ పెద్దమ్మ తల్లి ఆలయానికి రూ.25వేలు విరాళం

**బనగానపల్లెరూరల్, జనవరి13, ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలోని టంగుటూరు గ్రామ శివార్లలో వెలసిన శ్రీ పెద్దమ్మ తల్లి నిత్యాన్నదాన భవన నిర్మాణానికి టంగుటూరు గ్రామానికి చెందిన చింతల నాగేశ్వరరెడ్డి, మహేశ్వరమ్మ కుమారుడు సుదర్శన్‌రెడ్డి, ఉదయ్‌శ్రీ వీరి కుమారుడు యశ్విన్‌రెడ్డి శ్రీ టంగుటూరు పెద్దమ్మ తల్లి మీద ఉన్న భక్తితో తమ వంతుగా రూ.25వేలు విరాళాన్ని నిత్యాన్నదాన నిర్వాహకులు రామ గంగిరెడ్డి సోమవారం అందజేశారు. ఈ మేరకు దాత కుటుంబ సభ్యులచేత ఆలయ అర్చకులు అమ్మవారికి ప్రత్యేక పూజలు, కుంకుమార్చనలు నిర్వహింపజేశారు. అనంతరం అమ్మవారి తీర్థప్రసాదాలను వారికి అందజేశారు. విరాళం అందజేసిన దాత కుటుంబ సభ్యులకు శ్రీ పెద్దమ్మ తల్లి ఆశీస్సులు ఉండాలని, కమిటీ తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## 19 నుంచి యాగంటి శివదీక్ష మాలాధారణ

**- పోస్టర్లను ఆవిష్కరించిన పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి**

**బనగానపల్లె, జనవరి13, ప్రభాతవార్త:** బనగానపల్లె మండలం ఎర్రమల కొండల్లో వెలసిన మహిమాన్విత శైవక్షేత్రం యాగంటి శ్రీ ఉమామహేశ్వర దేవస్థానం శివదీక్ష మాలాధారణ ఈనెల 19 నుంచి ప్రారంభమవుతున్నట్లు ఆలయ ఈవో బి.చంద్రుడు తెలిపారు. ఈ మేరకు శివదీక్ష మహోత్సవాల గోడపత్రికలను నంద్యాల జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి దంపతులు ఆవిష్కరించారు. 19న మండల దీక్ష కాలం మాలాధారణ, ఫిబ్రవరి 8వ తేది అర్థమండల దీక్ష, ఫిబ్రవరి 18న ఏకాదశహ్నికమ్ మాలాధారణ ఉంటుందన్నారు. మార్చి 1న శివదీక్ష విరమణ, పూర్ణాహుతి కార్యక్రమాలు ఉంటాయని ఈవో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు మహేష్ శర్మ, ఆలయ సిబ్బంది రమేష్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ మందా జగన్నాధంకు నివాళులర్పించిన ఎంఎస్‌పీ నాయకులు



**కొలిమిగుండ్ల, జనవరి13, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండల కేంద్రంలో సోమవారం డాక్టర్ మందా జగన్నాధంకు కొలిమిగుండ్ల మండల ఎమ్మార్పీఎస్ మరియు ఎంఎస్‌పీ అధ్యక్షులు తోళ్ల నాగాంజనేయులు, గోపాల్‌గారి దస్తగిరి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డాక్టర్ మందా జగన్నాధం నాగకర్నూలు లోక్‌సభ నియోజకవర్గం నుండి నాలుగు సార్లు ఎంపిగా గెలుపొందారన్నారు. ఆయన మాదిగ సమాజం కోసం గొంతు విప్పిన తొలితరం నేత మందకృష్ణ మాదిగ చేస్తున్న ఎస్సీ వర్గీకరణ ఉద్యమానికి ఎల్లప్పుడు అండగా ఉన్నారన్నారు. ఆయన కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం హైదరాబాద్‌లోని ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందడం జరిగిందని వారి మరణం చాలా బాధాకరమని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్‌పీ జిల్లా సీనియర్ నాయకులు పసులూరి పెద్ద నారాయణ మాదిగ, ఎంఎస్‌పీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ బీసీ విభాగపు అధ్యక్షులుగా వాల్మీకి జగన్ ఎంపిక



**కొలిమిగుండ్ల, జనవరి13, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండల పరిధిలోని గొర్విమానుపల్లె గ్రామానికి చెందిన వాల్మీకి వీరజగన్‌ను బనగానపల్లె నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ బీసీ విభాగపు అధ్యక్షులుగా నియమితులయ్యారు. ఇందుకు కృషిచేసిన బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డిని సోమవారం వీరజగన్ మర్యాదపూర్వకంగా కలిసి ఆయనకు శాలువకప్పి పూలమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా వీరజగన్ మాట్లాడుతూ మండలంలో వైఎస్సార్‌సీపీ పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ మేరకు వైసీపీ అధ్యక్షులుగా, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డిలకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## విజేతలకు బహుమతుల ప్రదానం

**- శ్రీ రాజరాజేశ్వరి ఉన్నత పాఠశాలలో ఘనంగా సంక్రాంతి ముగ్గుల పోటీలు**

**గడివేముల, జనవరి13, ప్రభాతవార్త;** శ్రీ రాజరాజేశ్వరి పాఠశాలలో సంక్రాంతి సందర్భంగా సోమవారం ముగ్గుల పోటీలను ఘనంగా నిర్వహించారు. పాఠశాలలో 6వ తరగతి నుంచి 9వ తరగతి వరకు ముగ్గుల పోటీలను ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఇందులో ప్రతి తరగతిలో గెలుపొందిన విద్యార్థుల వివరాలను తెలియజేశారు. ఆరో తరగతిలో కె.వై.భువనేశ్వరి, టి.రాణి, బి.కీర్తిప్రియ, కె.మేఘన, సి.తేజశ్రీ, 7వ తరగతిలో పి.మోక్షిత, పి.లిఖీత, ఓ.లక్ష్మిపల్లవి, ఆర్.మీనాక్షి, ఎ.మానస, 8వ తరగతిలో జి.రూప, అనుష్కకుమారి, ఎం.మయూరి, వై.మానస, ఎం.మౌనిక, 9వ తరగతి నుంచి ఎం.అణుభాయ్, కె.మానస, సి.జోష్న, పి.రుచితశ్రీ, సి.మధుప్రవీణలు ముగ్గుల పోటీల్లో ప్రతిభ చాటారన్నారు. పాఠశాల కరస్పాండెంట్ ఎం.రామేశ్వరరావు, పాఠశాల ఏఓ ఎం.బి.ఎన్.రాఘవేంద్రరావు చేతులమీదుగా బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ ఎం.రామేశ్వరరావు మాట్లాడుతూ తమ పాఠశాలలో ప్రతి సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహిస్తామన్నారు. ముగ్గుల పోటీల్లో విద్యార్థినీలు విరివిగా పాల్గొని ప్రతిభ చాటుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు.

## మస్జీద్ కొత్త కమిటీని నియమించరాదు..!



**ఆదోని అర్బన్,జనవరి 13,ప్రభాతవార్త:** పట్టణంలోని కొడల్‌పేటలో ఉన్న ఇమామ్ కాశీం మస్జీద్(డోర్‌నంబర్ 26/293)కు కొత్తకమిటీని నియమించరాదని ఇమామ్ కాశీం మస్జీద్ మేనేజింగ్ కమిటీ ప్రెసిడెంట్ నధాడ్ ఇస్మాయిల్, ట్రెజరర్ మహబూబ్‌భాషా,సెక్రటరీ అన్వర్‌సాబ్, సభ్యులు ఖాజా,సునార్ సాబీర్‌లు అన్నారు. సోమవారం వారు మాట్లాడుతూ గత 20సం॥ల క్రితం మస్జీద్ జమాత్‌లో మతపెద్దలు,వార్డు ప్రజలు తమను కమిటీ ఎన్నుకున్నారన్నారు. నాటి నుండి కమిటీ సభ్యులుగా తాము కొనసాగుతున్నామని,పదేళ్ల నుండి మస్జీద్‌లో ఇమామ్,మౌజాన్‌లకు కూడా గౌరవ వేతనం బ్యాంకు ద్వారా అందిస్తున్నామన్నారు. ఈ విషయం జిల్లా వక్ఫ్‌బోర్డు అధికారులకు కూడా తెలుసునని అన్నారు. అయితే మహబూబ్‌భాషా,షకీల్,సమీర్ మౌలానాలు కొత్త కమిటీ వేస్తామని వార్డులో ప్రచారం చేస్తున్నారని ఇది సరైంది కాదన్నారు. ఒక కమిటీ కొనసాగుతుండగా మరో కమిటీని నియమించడం చట్టవిరుద్ధమన్నారు. వీరు వచ్చిన మూడు నెలల్లోనే మస్జీద్ ప్రతిష్టకు భంగం కలిగిస్తున్నారన్నారు. ఇలాంటి వారిపై జిల్లా వక్ఫ్‌బోర్డు అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే జిల్లా సొసైటీ రిజిస్టర్ అధికారులు కొత్త కమిటీని నియమించరాదన్నారు.

## 15న ప్రాతకోటలో జనసేనపార్టీ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి కబడీ పోటీలు

**పగిడ్యాల, జనవరి 13,ప్రభాతవార్త:** నంద్యాల జిల్లా పగిడ్యాల మండలం పడమర ప్రాతకోటలో శ్రీఅన్నపూర్ణ కాశీవిశ్వేశ్వర, నందీశ్వర వారల తిరుణాల సందర్భంగా 15వతేదీ బుధవారం ఉదయం 10గంటలకు జనసేన పార్టీ, గ్రామస్తుల అధ్వర్యంలో ఉమ్మడి కర్నూలు జిల్లా స్థాయి కబడీ పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆర్గనైజర్లు మిద్దె శ్రీనివాసులు, డి.మధు, యం.భీమానాయుడు తెలిపారు. సోమవారం వారు మాట్లాడుతూ గెలుపొందిన విజేతలకు మొదటి బహుమతి దాత:రూ.20,000లు షీల్డు (నందికొట్కూరు జనసేనపార్టీ నాయకులు) రెండవ బహుమతి దాత:రూ.15,000లు షీల్డు (హెల్త్‌సూపర్‌వైజర్ బివి.నాయుడు,నందికొట్కూరు కుమార్ మొబైల్ బిల్డర్) 3వబహుమతి దాత: రూ.10,000లు (డాక్టర్ ఎస్.వినోద్‌కుమార్, నందికొట్కూరు జయంతి ఆసుపత్రి) 4వ బహుమతి దాత : రూ. 8000లు (ప్రాతకోట వాల్మీకి యూత్) 5వ బహుమతి దాత : రూ. 5,000 లు (కె.మన్సూర్, రోషన్ పెస్టిసైడ్స్ ప్రాతకోట) 6వ బహుమతి దాత: రూ.3,000లు (మిద్దె స్వాములు మీసేవ ప్రాతకోట )నగదు బహుమతులు దాతల చేతులమీదుగా అందజేయడం జరుగుతుందనీ, 15వతేది ఉదయం 10గంటలలోపు ఆశక్తిగల కబడీ జట్లు రూ. 400లు ప్రవేశరుసుము చెల్లించి తమ కబడీ జట్లపేర్లను నమోదు చేసుకోవాలన్నారు. క్రీడాకారులకు బోజనవతి కల్పించడం జరుగుతుందనీ ఆర్గనైజర్లు తెలిపారు.

## సిపిఐ ఆద్వర్యంలో ముగ్గుల పోటీలు

**పత్తికొండ, జనవరి 13,ప్రభాతవార్త:** సిపిఐ శత వార్షికోత్సవాలను పురస్కరించుకుని భోగి పండుగ సందర్భంగా సోమవారం ఏఐఎస్ఎఫ్,ఏఐవైఎఫ్ మహిళా సమాఖ్య ఆద్వవర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ ముగ్గుల పోటీలలో గెలుపొందిన మహిళలకు మొదటి బహుమతి బీరువాను సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామచంద్రయ్య అందచేశారు. రెండో బహుమతి డ్రెస్సింగ్ టేబుల్‌ను ఎస్‌టియు రాష్ట్ర నాయకులు కుంపటి నారాయణ,మూడవ బహుమతి మిక్సీ బాక్స్‌ను సిపిఐ మండల కార్యదర్శి రాజాసాహెబ్‌లు అందచేశారు. అలాగే ముగ్గుల పోటీల్లో పాల్గొన్న మహిళలందరికి కన్సొలేషన్ బహుమతులు అందచేశారు. ఈ సందర్భంగా రామచంద్రయ్య మాట్లాడుతూ ప్రతిఒక్కరు సంక్రాంతి పండుగను సుఖసంతోషాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నబీరసూల్,పట్టణ కార్యదర్శి రామాంజనేయులు,జిల్లా సమితి సభ్యులు గురుదాస్,కారన్న,తిమ్మయ్య,సురేంద్రకుమార్,కృష్ణయ్య,పెద్ద ఈరన్న,ఏఐవైఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కారుమంచి,నియోజకవర్గ అధ్యక్షులు పెద్దయ్య,ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి శివ,మహిళా సమాఖ్య నాయకురాలు జయలక్ష్మి,ఎస్‌టియు నాయకులు కొత్తపల్లి సత్యనారాయణ,చంద్రశేఖర్,ప్రజాసంఘాల నాయకులు ఉపేంద్ర,విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగ,ఉపాధ్యాయ సమస్యలపై త్వరలోనే ఉద్యమ కార్యచరణ



**ఆదోని,జనవరి 13,ప్రభాతవార్త:** విజయవాడలో జరిగిన 78వ రాష్ట్ర కౌన్సిల్ సమావేశం నందు ఎస్‌టియు రాష్ట్ర అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు ఎల్ సాయిశ్రీనివాస్,మల్లు రఘునాథ్‌రెడ్డిలకు ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యలైన ఎస్‌టియు జిల్లా శాఖ నాయకులు బి వెంకటేశ్వర్లు,బి నాగరాజు,బి సుంకన్న,జీ వీరచంద్ర యాదవ్‌లు ప్రాతినిధ్యం చేశారు. పురపాలక ఉపాధ్యాయుల పదోన్నతుల విషయమై మిగిలిపోయిన స్కూల్ అసిస్టెంట్స్ లాంగ్వేజెస్ తెలుగు,హిందీ,ఉర్దూ తదితర పోస్టులను వెంటనే పదోన్నతులు కల్పించాలని, పురపాలక ఉపాధ్యాయుల జిపిఎఫ్ సౌకర్యాన్ని పూర్తిస్థాయిలో ఇంప్లిమెంట్ చేయాలని,ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయుల పదోన్నతుల విషయంలో సందిగ్ధతను తొలగించి వెంటనే పదోన్నతులు కల్పించాలని,పురపాలక పాఠశాలలో మిగిలిపోయిన సెకండరీ గ్రేడ్ తదితర తత్సమాన పోస్టులను ఉన్నతీకరించాలని,పెండింగ్ బకాయిలైన పీఎఫ్ లోన్స్,ఏపిజిఎల్ఐ లోన్స్ ఫైనల్ సెటిల్‌మెంట్స్,సరెండర్ లీవ్స్,ఎన్ క్యాష్మెంట్ చెల్లింపులను వెంటనే చేపట్టాలని,కేజీబివి వాళ్లకు ఎంటీఎస్ వర్తింపచేయాలని,బదిలీల్లో 2023లో ప్రమోషన్స్ ఉపాధ్యాయులకు అవకాశం ఇవ్వాలని,ట్రాన్స్‌ఫర్స్ లో అకాడమిక్ ఇయర్స్‌ను పరిగణలోకి తీసుకోవాలని, మోడల్ స్కూల్ టీచర్ల సమస్యలను పరిష్కరించాలని,గురుకుల ఉపాధ్యాయుల సమస్యలు తదితర అంశాలపై ప్రభుత్వానికి ప్రాతినిధ్యం చేయగా ఎస్‌టియు రాష్ట్ర అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు స్పందిస్తూ త్వరలోనే సమస్యలపై ఉద్యమ కార్యచరణ చేపడతామని తెలియజేయడం జరిగిందని పేర్కొన్నారు.

# పార్టీ కోసం కష్టపడే కార్యకర్తకు గుర్తింపు ఉంటుంది

**:- ఆలూరు ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి**



**చిప్పగిరి,జనవరి 13,ప్రభాతవార్త:** వైసిపి పార్టీ అభివృద్ధికి కష్టపడే ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు అంటూ కచ్చితంగా ఉంటుందని ఆలూరు ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి పేర్కొన్నారు. సోమవారం చిప్పగిరిలోని ఎమ్మెల్యే కార్యాలయంలో వైసిపి పార్టీ పెద్దలు,జిల్లా కార్యదర్శిగా ఎన్నుకున్న అర్థగేరి శ్రీనివాసులు రెండోసారి వైసిపి కన్వీనర్‌గా ఎన్నుకున్న దేగులపాడు జూటూరు మారయ్య,హాలహర్వి మండల కన్వీనర్ రామిరెడ్డిలు ఎమ్మెల్యే బుసినే విరుపాక్షిని కలిసి కృతజ్ఞతలు తెలిపి పూలమాల,శాలువాలతో ఘనంగా సన్మానించారు. అలాగే పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుకుం టున్నామన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీలో ప్రతి కార్యకర్తకు ఒక గుర్తింపు అనేది అక్షరాల నిజం చేసే పార్టీ ఏదైనా ఉందంటే మన వైసిపి పార్టీ అన్నారు. అందుకు ఉదాహరణ ఒక సాదాసీదా కార్యకర్త అయినటువంటి అర్థగేరి శ్రీనివాసులును జిల్లా కార్యదర్శిగా ఎన్నుకోవడం అన్నారు. పార్టీ అధికారంలో ఉన్నా లేకపోయినా కూడా ఏ ఒక్క కార్యకర్త అధైర్య పడకుండ ముందకు పోవాలన్నారు. మీ అందరికి కూడా అందుబాటులో నేను ఉంటూ మీ సహకారం కూడా నాకు అందివ్వాలన్నారు. భవిష్యత్తులో ఆలూరు నియోజకవర్గంలో తిరుగులేని శక్తిగా మనం ఎదుగుతామని అందుకు నాయకులతో పాటు ప్రతిఒక్క కార్యకర్త కూడా పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. నియోజకవర్గ ప్రజలకు,వైసిపి కుటుంబ సభ్యులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలుపుకుం టున్నానన్నారు. ఈ కార్యక్రమంలో కామినేహాల్ జనార్ధన్,స్థానిక వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## పట్టణ అభివృద్దే తమ ధ్యేయం..!



**పత్తికొండ,జనవరి 13,ప్రభాతవార్త:** పట్టణ అభివృద్దే తమ ధ్యేయమని సర్పంచ్ కొమ్ము దీపిక,మాజీ ఎంపిపి నాగరత్న మ్మ,ఈఓ నరసింహులు అన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజలకు సోమవారం భోగి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణం అభివృద్ధి చేసేందుకు తమవంతు కృషి చేస్తామన్నారు. గతంలో పట్టణంలో నడి బొడ్డున ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు నిర్మించిన సచివాల యం-4,5,6,లైబ్రరీ,భవితా స్కూల్,ప్రభుత్వ మన్రో పాఠశాల ఉన్నాయని ఈ ప్రాంతంలో నిత్యం ప్రజలు బ్రాహ్మ ణవీధి,కుమ్మరివీధి తదితర కాలనీలకు రాకపోకలు సాగిస్తుంటారన్నారు. అయితే రోడ్డు పక్కన డ్రైనేజీ చెత్తచెదారంతో దుర్వాసన వెదజల్లుతుండేదని దీనిని గుర్తించిన పంచాయతీ అధికారులు వెంటనే స్పందించి సిసిరోడ్లు వేసి గరుసుతో చదును చేయించి అందంగా తీర్చిదిద్దారన్నారు. కాంట్రాక్టర్ పాలభాషాకు ఏ పనిచెప్పినా కాదనకుండ చేసి చూపించేవాడన్నారు. ఇలాంటి అభివృద్ధి కార్య క్రమాలు పట్టణంలో చాలా చేశారని వారు గుర్తుచేశారు. ప్రభుత్వం ఏదైనా ప్రజలకు సేవ చేయడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు.

## కనిపించే దేవుళ్లు గురువులు



**కోవెలకుంట్ల, జనవరి 13,ప్రభాతవార్త:** దేవుడు మనకు ప్రత్యక్షంగా కనిపించక పోయిన కనిపించే దేవుళ్ళ గురువులని బనగానపల్లె కాంగ్రెస్ పార్టీ ఇంచారి జ బాలుయాదవ్ అన్నారు. భోగి పండుగను పురస్కరించుకుని సంజామల మండలంలోని పేరుసో మలప్రాదమిక పాఠశాల్లో ఉపాధ్యాయుడు రామరాజు నేతృత్వం లో విద్యార్థినీలకు ముగ్గుల పోటీలను ఏర్పాటు చేశారు.ఈ పోటీలో పాల్గొన్న విజేతలు గానిలిచిన వారికి బనగానపల్లె కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి గూటం బాలుయాదవ్ బహుమతులను అందించారు. అంతకు ముందు జరిగిన సమావేశంలో బాలుయాదవ్‌తో పాటు సిఐ హనుమంత నాయక్, యస్ఐ రామణయ్య, తెలుగుదేశం నాయకుడు శీలంవెంకటేశ్వర్లు, మంచాల దేవి, శ్రీవిద్య స్కూల ప్రిన్సుపల్ చెన్నమ్మ, యంఈఓ ఈశ్వరయ్య,రెడ్‌క్రాస్ సొసైటీ సభ్యులు నాగరాజయాదవ్, గ్రామ పెద్దలు పాల్గొనగా ఈసందర్భముగా బాలుయాదవ్ మాట్లాడుతూ విద్యార్థులు విద్యలో మేటిగా నిలువాలని కోరారు. ముఖ్యంగా తల్లిదండ్రు గురువు తర్వాతనే దేవుడున్నారు. దేవుడు మనందరకి ఎలా ఉంటారో కనిపించక పోయిన ఇక్కడ విద్యార్థులకు గురువులు కనిపించే దేవుళ్లని అయన చెప్పారు. అందుకు గురువును మించిన దైవము లేదని గురువులను గౌరవించాలని చెప్పారు

## ఘనంగా బోగీ పండుగ వేడుకలు

**కోవెలకుంట్ల, జనవరి 13,ప్రభాతవార్త:** కోవెలకుంట్ల సబ్ డివిజన్‌లో బోగీ పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉదయానే స్త్రీలు తమ ఇళ్ల ముంగిట గోబ్బెమ్మలతో ముగ్గులు వేయడ వాడ వాడ కనిపించింది అలాగే ప్రతి ఇంటి వద్ద బోగీ మంటలను ఏర్పాటు చేసుకుని ఉత్సవములాగా బోగీ మంటల చుట్టు ఇంటిల్లి పాటు ప్రదక్షణలు చేశారు. ముఖ్యంగా సంక్రాంతికి పండుగకు కొత్త కోడళ్లు, కొత్త అళ్లులు కనించడముతో కోవెలకుంట్లలో బోగీ సంక్రాంతి సంబరాలుఘనంగా చేపట్టారు.

## పెరిగిన కరెంటు చార్జీల బిల్లులు

### భోగిమంటల్లో తగలబెట్టిన ప్రజలు



**హొళగుంద,జనవరి 13,ప్రభాతవార్త:** సిపిఎం ఆద్వర్యంలో సంక్రాంతి భోగి పండుగ సందర్భంగా సోమవారం పెరిగిన విద్యుత్ చార్జీలు తగ్గించాలని, ట్రూఅప్ చార్జీలు రద్దు చేయాలని,స్మార్ట్‌మీటర్లు పెట్టే విధానాన్ని మానుకోవాలని కోరుతూ భోగిమంటల్లో కరెంటు బిల్లులు వేసి తగలబెట్టి ప్రజలు పెద్దఎత్తున నినాదాలు చేస్తూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ ప్రాంతీయ కమిటీ సభ్యులు వెంకటేష్,నాయకులు నాగరాజులు మాట్లాడుతూ సంక్రాంతి భోగి పండుగను ఎంతో సంబరంగా ఆనందంగా జరుపుకుంటారన్నారు. రైతులు పంటలు పండించిన కొత్త ధాన్యం ఇంటికి తెచ్చి పిండి వంటలతో రకరకాలుగా వంటలు చేసుకుని బంధుమిత్రులతో సంతోషంగా ఉంటారన్నారు. కానీ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సంక్రాంతి పండుగ సంతోషం ప్రజలకు దూరమైపోయిందన్నారు. నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగిపోవడం వలన సామాన్య,పేద,మధ్య తరగతి ప్రజలు ఆర్థిక ఇబ్బందులతో పిండి వంటలు చేసుకుని సంతోషంగా తినే పరిస్థితి లేకుండా పోయిందన్నారు. దీనికితోడు కరెంటు ట్రూఅప్ చార్జీల పేరుతో ప్రజలపై రూ.20 వేలకోట్లు బారాలు వేసి చార్జీలు పెంచి ప్రజలకు సంక్రాంతి పండుగ ఆనందం లేకుండా చేశారని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఇచ్చిన హామీ ప్రకారం పెంచిన కరెంటు ట్రూఅప్ చార్జీలను వెంటనే రద్దు చేసి మాట నిలబెట్టుకోవాలన్నారు. అలాగే స్మార్ట్‌మీటర్లు పెట్టే విధానాన్ని మాను కోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో హమాలీ నాయకులు సీనియర్ కట్టప్ప,ద్యావన్న,ఈడిగ రాముడు,ఈడిగ ఈరన్న,వాసప్ప,గురుపాద,ఎం అలాం తదితరులు పాల్గొన్నారు.

## రస్తాకు రాళ్లు పెట్టారని..ఇరువర్గాలు ఘర్షణ..!

**:- టిడిపి నాయకునికి తీవ్రగాయాలు-ఆసుపత్రికి తరలింపు**



**చిప్పగిరి,జనవరి 13,ప్రభాతవార్త:** మండల పరిధిలోని బంటనహాల్ గ్రామంలో సోమవారం ఇరువర్గాల మధ్య ఘర్షణ జరిగి,టిడిపి నాయకునికి తీవ్రగాయాలై ఆసుపత్రికి తరలించినట్లు గ్రామస్తులు విలేకర్లకు తెలిపారు. వివరాలు ఇలా వున్నాయి. చిప్పగిరి మండలంలోని బంటనహాల్ గ్రామానికి చెందిన టిడిపి నాయకుడు కాజీపురం రామాం జనేయులు వర్గానికి,అదేగ్రామానికి చెందిన తలారి సూరి వర్గానికి రోడ్డుకు రాళ్లు అడ్డుపెట్టారనే విషయంలో రెండురోజుల కిందట ఘర్షణ చోటు చేసుకున్నట్లు గ్రామస్తులు పేర్కొంటున్నారు. దీంతో సోమవారం తలారి సూరి వర్గం టిడిపి నాయకుడు రామాంజనేయులు వర్గంపై దాడి చేసి కట్టెలతో కొట్టి తలకు బలమైన రక్తగాయాలు చేసినట్లు సమాచారం. తీవ్రంగా గాయపడిన టిడిపి నాయకుడు రామాంజనేయులును గుంతకల్లు ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స నిమత్తం తరలించి అక్కడ నుంచి మెరుగైన వైద్యం కోసం అనంతపురంకు అక్కడ నుండి కర్నూలుకు చికిత్స కోసం డాక్టర్లు రెఫర్ చేసినట్లు గ్రామస్తులు తెలిపారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# యువత ఆద్వర్యంలో క్రికెట్ పోటీలు



**హొళగుంద,జనవరి 13,ప్రభాతవార్త:** యువత ఆద్వర్యంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు వారీసు,గౌస్,అబ్దుల్ రవూఫ్,శీను,అశోక్,మల్లి, సిద్దు,షాలీ అమాన్‌లు తెలిపారు. హొళగుందలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో 4 రోజుల పాటు క్రికెట్ పోటీలను సోమవారం ప్రారం భించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రికెట్ పోటీల్లో ఫైనల్లో గెలుపొందిన వారికి రూ.10వేలు,రన్నరప్‌కు రూ.5వేలు పారిశ్రా మికవేత్త రాజాగౌడ్ ఇవ్వనున్నట్లు తెలిపారు. వారియర్స్ లెవెన్,హొళగుంద లెవెన్‌ల మద్య మ్యాచ్ జరుగగా వారియర్స్ లెవెన్ పది ఓవర్లలో 102 పరుగులు చేయగా మోహిద్ 25బంతుల్లో 45పరుగులు చేసి టాప్‌స్కోరర్‌గా నిలిచాడు. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన హొళగుంద లెవెన్ 8ఓవర్లలో ఒక్క వికెట్ మాత్రమే కోల్పోయి 103పరుగులు చేసి విజయం సాధించింది. ఇందులో పిసి కానిస్టేబుల్ అయిన సంజయ్‌రాజు 27బంతుల్లో 65పరులు చేసి టాప్ స్కోరర్‌గా నిలిచి ఒంటిచేత్తో జట్టును గెలిపించాడు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాఠశాల చైర్మన్ ద్వారకానాథ్,వైస్ చైర్మన్,టిడిపి మండల సీనియర్ నాయకులు కాకిసీతప్ప,ముల్లా మోయిన్, ఎండి హల్లి సర్పంచ్ సుధాకర్,ఎల్లార్తి అర్జున్,జనసేన నాయకులు అశోక్,వీరేష్,బికె వీరేష్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మానసిక ఉల్లాసాన్ని కలిగించేందుకు క్రీడలు ఎంతో ఉపయోగపడతాయని ప్రతిఒక్కరు స్నేహభావంతో క్రికెట్ ఆడాలని సూచించారు. ఎవరు గెలిచినా.ఎవరు ఓడినా.అందరు సమానంగా ఐకమత్యంతో ఉండాలన్నారు. క్రీడాకారులు మండల స్థాయి నుంచి రాష్ట్రస్థాయికి ఎదగాలని వారు ఆకాంక్షించారు.

## అంగరంగ వైభవంగా శ్రీగోదారంగనాధుల కళ్యాణం



**కర్నూలు విద్య, జనవరి 13, ప్రభాతవార్తః** శ్రీగోదారం గనాధుల కళ్యాణం అంగరంగవైభవంగా నిర్వహించారు. భరతమాత దేవాలయం నాగిరెడ్డి రెవిన్యూ కాలనీ మొదటి కార్యక్రమం ఎదురుకొల్లు ఉత్సవంతో ప్రారంభమై కమిటీ వారు మరియు శ్రీవిష్ణు సహస్ర నామ సత్సంగ వారు వేదపండితులు మధుసూదనా ఆచార్యులు వారి బృందం శ్రీగోదా రంగనాధుల కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. ఈసందర్భంగా విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు నందిరెడ్డి సాయిరెడ్డి మాట్లాడుతూ గత 35 సంవత్సరాలుగా శ్రీభరతమాత దేవాలయంలో కర్నూలు శ్రీవిష్ణు సహస్ర నామ సత్సంగ వారి ఆధ్వర్యంలో అంగరంగవైభవంగా అధిక సంఖ్యలో భక్తులతో మాతృమూర్తులతో విశేషంగా నిర్వహిస్తున్నారు. ఇప్పుడున్న ఆలయ కమిటీ నిర్వాహకులు కార్యక్రమాన్ని దిగ్విజయంగా కళ్యాణం నిర్వహిస్తు 2000 మందికి అన్నదాన కార్యక్రమం చిత్రాల విజయకుమార్ దాత సహకారంతో నిర్వహిస్తున్నారు. కార్యక్రమంలో సందడి మహేష్, ఆలయ అధ్యక్షులు మేడా సుబ్రమణ్యం స్వామి, గురుజీ శ్రీలలితా పీఠవ్యవస్థాపకుడు ప్రతాప్‌రెడ్డి, శ్రీనివాసరెడ్డి, మల్లెల పెద్ద పుల్లారెడ్డి, కొండా శ్రీనివాసులు, తిమ్మయ్య, మాదం కొండయ్య, లావణ్య, శ్రీదేవి, అన్నపూర్ణమ్మ, శకుంతల, ఇందిరా, గాయత్రి, పద్మ, విశేషంగా మాతృశక్తి కార్యక్రమంలో పాల్గొని దిగ్విజయంగా నిర్వహించడం జరిగింది.

## ముగ్గుల పోటీలలో విజేతలకు బహుమతులు ప్రధానం



**ఆళ్లగడ్డ, జనవరి 13, ప్రభాతవార్తః** ఆళ్లగడ్డ పట్టణంలోని శ్రీవిశ్వరూపనగర్ శ్రీశ్రీశ్రీ కాళికామాత దేవాలయంలో సంక్రాంతి ఉత్సవాలలో భాగంగా సోమవారం భోగి పండుగ సందర్భంగా నిర్వహించిన ముగ్గుల పోటీలలో గెలుపొందిన విజేతలకు పట్టణ ఎస్ఐ నగినా చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. ముందుగా ఆలయ అధ్యక్షుడు ప్రముఖ శిల్పి దురగడ్డ రవీంద్రాచారి, మహిళా అధ్యక్షురాలు దురగడ్డ అనురాధల ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈపోటీల్లో సుమారు 35 మంది పాల్గొనగా ప్రథమ బహుమతి రాధా చంద్రికకు మూడు తులాల వెండికుంకుమ భరణి, ద్వితీయ బహుమతి మహేశ్వరీకి రెండు తులాల వెండి కుంకుమ భరణి, తృతీయ బహుమతి మేధాకు ఒకటిన్నర తులం వెండి కుంకుమ భరణి అందించారు. పోటీల్లో పాల్గొన్న ప్రతిఒక్కరికి ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. అనంతరం ఇన్నర్ కమిటీ సభ్యులు కాళికామాత ఆలయ కోలాటం సభ్యులకు ప్రోత్సాహ బహుమతులు అందజేశారు. ఈకార్యక్రమంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకులు, సమాజ సేవకులు, గంగన్న, ఇన న్నర్ విల్ సభ్యులు ఆలయ కమిటీ సభ్యులు, మహిళా కమిటీ సభ్యులు, యువజన సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## ఏఐవైఎఫ్ రాష్ట్ర మహాసభల పోస్టర్‌లు విడుదల..



**ఎమ్మిగనూరు క్రైం ,జనవరి 13 ప్రభాతవార్త:** ఫిబ్రవరి 6వ తేది నుండి 9 తేది వరకు శ్రీకాకుళంలో జరుగు ఏఐవైఎఫ్ 22వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు ,జిల్లా సహాయ కార్యదర్శి రాజీవ్‌లు సోమవారం ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు పోస్టర్లను విడుదల చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలోని 26 జిల్లాకు చెందిన వారిని అక్కడ ఉద్యోగం, ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రపంచంలోనే అత్యధికంగా యువత ఉద్యోగం, ఉపాధి కల్పించడంలో విఫలం చెందిందన్నారు. బిజెపి అధికారంలోకి రాక ముందు ఏడాది రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి, అధికారంలోకి వచ్చి 11 సంవత్సరాలు కావస్తున్నా ఇచ్చిన హామీ మేరకు 22 కోట్ల ఉద్యోగాలు ఇవ్వాలి స ఉందన్నారు. ఉద్యోగాలు అడిగితే బిజెపి ప్రభుత్వం పకోడిలు, బజ్జిల బండ్లు పెట్టుకోవాలని సలహా ఇవ్వడం దుర్మార్గమన్నారు. విభజన సమయంలో ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ఉత్తరా ంధ్ర, రాయలసీమ ప్రాంతాలను ప్రత్యేక ప్యాకేజీ ఇస్తామని చెప్పిన హామీ నేటికి అమలు చేయలేదన్నారు. నూతన పరిశ్రమలు ఏర్పాటు చేయడంలో పాలకులు విఫలం చెందారన్నారు. సమగ్ర విభజన విధానం తీసుకురావాలని, భగత్ సింగ్ నేషనల్ గ్యారెంటీ యాక్ట్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. బిజెపి అనుసరిస్తున్న మతోన్మాధ విధానంకు వ్యతిరేఖంగా పోరాటాలు చేయాలని యువతకు పిలుపు నిచ్చారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే విశాఖ ఉక్కు ప్రైవేటీకరణను విరమించుకోవాలని, కడపలో ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటు చేయాలని, అందుకు అనుగుణంగా రాష్ట్ర మహాసభల్లో తీరా ్మణం చేసి ఉద్యామాలకు కార్యచరణ సిద్ధం చేయడం జరుగుతుందన్నారు. ఈసమావేశంలో ఏఐవైఎఫ్ నందవరం మండల కార్యదర్శి నరసింహులు, కోసిగి మండల కార్యదర్శి జీవన్, నాయకులు పాల్గొన్నారు.

# ఏపిలో ఐదుగురు ఐపియస్‌లు బదలీ

**నంద్యాల ఎయస్‌పిగా మందా జావళిఅల్ఫోన్**

**నంద్యాల, జనవరి 13,ప్రభాతవార్త్రప్రతినిధి:** ఏపిలో 2021-22 బ్యాచ్‌కు చెందిన ఐదుగురు ఐపియస్‌లను బదలీ చేస్తు రాష్ట్ర ప్రభుత్వం ఉత్వర్వులు జారీ చేసింది. అందులోనంద్యాల ఎయస్‌పిగా మందా జావళి అల్ఫోన్‌ను నియమిస్తు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈమెతో పాటు రాజంపేట ఏయస్‌పిగా మనోజ్‌రామ్‌నాథ్ హెగ్డే,కాకినాడ ఏయస్‌పిగా దేవరాజ్‌మనీష్, తాడిపత్రి ఏయస్‌పిగా రోహిత్‌కుమార్‌చౌదరి, చింతలపల్లి ఏయస్‌పిగా నవజ్యోతిమిశ్రాలను నియమిస్తు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

# భోగి మంటలలో విద్యుత్ బిల్లులు ధగ్దం

**నందికొట్కూరు,జనవరి 13,ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం పెంచిన విద్యుత్ బిల్లులను సిపియం పార్టీ ఆధ్వర్యంలో భోగి మంటలలో విద్యుత్ బిల్లులను పట్టణంలోని వివిధ కాలనీలలో మరియు కొణిదేల గ్రామంలో మంటల్లో బిల్లులను ధగ్దం చేసి నిరసన తెలిపారు. సోమవారం జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.నాగేశ్వర్‌రావు, టి.గోపాలక్రిష్ణ మాట్లాడుతు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు జగన్మోహాన్‌రెడ్డి విద్యుత్ చార్జీలు పెంచిన సంధర్భంగా బాధుడే భాధుడు అని పెద్ద ఎత్తున కార్యక్రమం చేపట్టిన చంద్రబాబునాయుడు తాము అధికారంలోకి వస్తే చార్జీలు పెంచబోమని చార్జీలను తగ్గిస్తామని, స్మార్ట్ మీటర్లు బిగిస్తే ధ్వంసం చేయండి అని పిలుపు నిచ్చిన టిడిపి,జనసేన పార్టీలు ప్రజలకు సమాధానం చెప్పాలని వారు డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రజలపైన కూటమి ప్రభుత్వం సర్దుబాటు చార్జీలు,ట్రూఆఫ్ చార్జీలు పేరుతో దాదాపను రూ.15 వేల కోట్లు భారాలు మోపుతున్నా యని,రైతులకు, గృహాలకు, ఉరి తాడుగా మారే స్మార్ట్ మీటర్లను వెంటనే తొగించాలనిఇ వారు డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో నాయకులు ఉస్మాన్‌బాష, బాబు, బెస్తరాజు,వెంకటేశ్వర్లు, సాజిదాబి, డి.వి.నాయక్,రంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారులు గెలుపోటములు సమానంగా స్వీకరించాలి..!



**ఆస్పరి,జనవరి 13,ప్రభాతవార్త:** క్రీడాకారులు గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలని సర్పంచ్ మూలింటి రాధమ్మ,జడ్‌పిటిసి దొరబాబు,ఎస్ఐ నరసింహులు అన్నారు. మండల కేంద్రమైన ఆస్పరిలో సోమవారం స్థానిక జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణలో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ఆస్పరి యూత్ సేవా సమితి కమిటీ సభ్యులు రామకృష్ణ,మహేష్,అరవింద్,నరసింహల ఆద్వర్యంలో జిల్లాస్థాయి కబడ్డీ పోటీలను నిర్వహించారు. ఈ కబడ్డీ పోటీలను రిబ్బన్‌కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు ఆడడం మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయన్నారు. ఈ పోటీల్లో గెలిచిన జట్లకు మొదటి బహుమతి రూ.20,116,రెండో బహుమతి రూ.10,116,మూడో బహుమతి రూ.5,116లు అందచేయనున్నట్లు తెలిపారు. కబడ్డీ పోటీలకు 18జట్లు పాల్గొన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కెడిసిసి మాజీ డైరెక్టర్ మూలింటి రాఘవేంద్ర,టిడిపి మాజీ మండల కన్వీనర్ ఎస్ తిమ్మన్న,టిడిపి నాయకులు సతీష్‌కుమార్,మేకల రంగనాథ్,శేఖర్,రంగన్న,ఆర్గనైజర్లు విజయ్,హేమంత్, వీరేష్,అక్బర్, రాజు,మసాల రవి,నరసప్ప,బాలముని తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల అభివృద్ధికి కృషిచేస్తాం



**కొత్తపల్లె, జనవరి 13, ప్రభాతవార్తః** చదివిన పాఠశాల అభివృద్ధి విద్యార్థుల ఉన్నత చదువుల కోసం ప్రత్యేక కృషిచేస్తామని పాఠశాల పూర్వపు విద్యార్థుల సేవా సమితి అధ్యక్షులు డా.మన్సూర్‌బాష, ప్రధాన కార్యదర్శి రామకృష్ణ, కార్యదర్శి ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు దినేష్‌కుమార్‌లు అన్నారు. మండలంలోని గోకవరం గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాఠశాల పూర్వ విద్యార్థుల సేవా సమితి కమిటీని పాఠశాల పూర్వ విద్యార్థులు, గ్రామ పెద్దలు ఎన్నిక నిర్వహించారు. పూర్వ విద్యార్థు ్ల సేవా సమితి కమిటీ అధ్యక్షులుగా ఆత్మకూరు ప్రముఖ వైద్యులు డా.మన్సూర్ బాషా, ఉపాధ్యక్షులుగా పుల్యాల చంద్రారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా ఎం రామకృష్ణ, కార్యదర్శిగా ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు దినేష్ కుమార్, ట్రెజరర్‌గా వెంకటరమణ, గౌరవ సలహాదారులుగా వెంకటస్వామిలను ఎను ్నకున్నారు. వీరితో పాటుగా 23 మంది సభ్యులతో కూడిన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ గోకవరం గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అభివృద్ధి ప్రత్యేక కృషిచేస్తామన్నారు. పాఠశాల అభివృద్ధి కోసం కావాల్సిన సౌకర్యాలపై ఉపాధ్యాయులతో కలిసి సమావేశం ఏర్పాటు చేసుకొని సమస్యలపై చర్చిస్తామన్నారు. పాఠశాల అభివృద్ధి కోసం చర్చిన సమస్యలను పరిష్కరించే దిశగా పూర్వ విద్యార్థుల కమిటీ పనిచేస్తుందన్నారు. ఈకార్యక్రమంలో గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు, పూర్వపు విద్యార్థుల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా సంక్రాంతి పండుగ వేడుకలు



**వెల్దుర్తి, జనవరి13,ప్రభాతవార్త:** మండలకేంద్రమైన వెల్దుర్తితో పాటు గ్రామాల్లో సోమవారం సంక్రాంతి పండుగ వేడుకలు ఘనంగా జరుపు కున్నారు.కొత్తఅల్లుల్లను పండుగకు పిలుచుకొని పిండివంటలు చేసి పెట్టారు.భక్తిశ్రద్దలతో చిన్నారులు మొదలుకొని యువత, కొత్తజం టలు,వృద్దులు కొత్తబట్టలు ధరించి ఆలయాల్లో ప్రత్యేకపూజలు చేశారు.మండలంలోని కొంతమంది రైతులు బోర్లకింద తాము పండించిన పంటలను ఇళ్లకు చేర్పించారు. యుక్తవయస్సు అమ్మాయిలు, చిన్నారులు సైతం ఇళ్లముంగిట రంగులతో ముగ్గులు వేశారు.యువత గాలిపటాలను ఎగురవేశారు.ప్రతి ఇంటి ముంగిట ప్రజలంతా భోగిమంటలు వేసుకున్నారు.ఆ భోగి మంటలు చెడును పారద్రోలి మంచిగా మానవాళికి అందించాలని వారు కోరుకున్నారు.

## కన్నుల పండువగా పౌర్ణమి వేడుకలు



**ఆదోనిలీగల్, జనవరి13, ప్రభాతవార్త;** ఆదోని పట్టణంలో కొలువుదీరిన శ్రీ గంగాభవానీ దేవాలయంలో పౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా గంగాభవానీమాతకు అభిషేకాలు, అర్చనలు చేశారు. అనంతరం ఉత్సవమూర్తికి పాలాభిషేకం, అర్చనలు, అభిషేకాలు, అర్చనలు చేశారు. అనంతరం ఉత్సవమూర్తికి పాలాభిషేకం, అర్చనలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్ధ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో గంగపుత్ర సంఘం నాయకులు తెలుగు ఈరన్న, ఆటో వెంకటేష్, మేఘనాథ్, బేల్దారి నగేష్, టీచర్ రంగన్న, దుల్లయ్య, దీపక్ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా భోగి వేడుకలు- ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేపట్టిన ప్రజలు



**ఆదోనిలీగల్, జనవరి13, ప్రభాతవార్త;** ఆదోని పట్టణంలో సోమవారం సంక్రాంతి సంబరాలు మొదలయ్యాయి. భోగి పండగ సందర్భంగా ఉదయాన్నే ప్రజలు భోగి మంటలను వేసుకుని సంబరాలు చేసుకున్నారు. మంగళవారం మకర సంక్రాంతిని ఘనంగా జరుపుకోనున్నారు. ఉదయం పిండి వంటలను తయారు చేసుకుని ఆలయాలకు వెళ్లి పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. రైతులు కొత్తగా ఇంటికి వచ్చిన పంటల దిగుబడులను ఆలయాల్లో ఉంచి పూజలు చేశారు. ఆదోని పట్టణంలోని అంబాభవానీ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాల్లో బిండే శంకర్, ఆదిశేషులు, బిండె శంకర్, రఘునాథ్, ఎస్.జె.నాగరాజ్, వినోద్, లక్ష్మణ్, పాండే మోహన్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## వసుధ ఫౌండేషన్ సేవలు చిరస్మరణీయం - బీసీ ఇందిరారెడ్డి



**బనగానపల్లెరూరల్, జనవరి13, ప్రభాతవార్త:** వసుధ ఫౌండేషన్ చైర్మన్ మంతెన వెంకటరామరాజు అందిస్తున్న సేవలు చిరస్మరణీయమని రాష్ట్ర రోడ్లు, భవనాలు, మౌలిక సదుపాయాలు మరియు పెట్టుబడుల శాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి సతీమణి, రాష్ట్ర థ్రోయ్‌బాక్సింగ్ చైర్‌పర్సన్ బీసీ ఇందిరారెడ్డి అన్నారు.ఈ మేరకు టీడీపీ నంద్యాల పార్లమెంట్ వాణిజ్య విభాగం అధ్యక్షులు, ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ నంద్యాల జిల్లా అధ్యక్షులు టంగుటూరి శీనయ్య ఆధ్వర్యంలో వసుధ ఫౌండేషన్ సహకారంతో వివిధ అనారోగ్య కారణాలతో బాధపడుతూ ప్రైవేట్ ఆసుపత్రుల్లో చికిత్స తీసుకునే స్థోమతలేని ఐదుగురికి రూ.30వేలు విలువచేసే చెక్కులను బీసీ ఇందిరారెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఇందులో బనగానపల్లె పట్టణానికి చెందిన ఉసేనమ్మ, చిన్నరాముడు, అనంతమ్మ, ఉసేని, రామకృష్ణలకు చెక్కులను అందించారు. ఈ కార్యక్రమంలో భాగంగా బీసీ ఇందిరారెడ్డి, టంగుటూరి శీనయ్య, భరతుడులు మాట్లాడుతూ గతంలో వసుధ ఫౌండేషన్ తరుపున విద్యార్థులకు నోటు పుస్తకాలు మరియు ఉపకారవేతనాలు అందించడం జరిగిందన్నారు. అదే విధంగా కరోనా కష్టకాలంలో ఎనిమిది మందికి ఆర్థిక సహకారం అందజేయడం జరిగిందని వసుధ ఫౌండేషన్ సేవలను అభినందించారు. ఇందుకు సహకరించిన పెండేకంటి రమణ్ కుమార్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఆర్థిక సహాయం పొందిన వారు మాట్లాడుతూ తమకు ఆరోగ్యం సరిగాలేక ప్రైవేట్ ఆసుపత్రుల్లో చికిత్స తీసుకునే లేకపోవడంతో టంగుటూరి శీనయ్యను సంప్రదించామన్నారు. ఇందుకు వెంటనే స్పందించిన శీనయ్య తమకు ఆర్థిక సహాయం అందేలా చేశారన్నారు. దీనిలో టంగుటూరి శీనయ్య కృషి ఎంతగానో ఉందని వారు శీనయ్యకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీచర్లు నాగరాజు, ప్రతాప్‌లతోపాటు మల్లారెడ్డి, లాయర్ నాగేంద్రారెడ్డి, కోడి నాగేష్‌బాబు, కాసుల జంగంశెట్టి, యనకండ్ల ఖాదర్, కూరగాయల శేఖర్, ఎర్రబోలు పవన్ కుమార్‌రెడ్డి, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మిగనూరు.. జాతరకు వేళాయే..!

- 15న శ్రీనీలకంఠేశ్వరుని మహా రథోత్సవం
- నాలుగు దశాబ్ధాలుగా సాగుతున్న రథోత్సవం
- లక్షల్లో హాజరు కానున్న భక్తులు
- జాతర సంధర్బంగా సాంస్కృతిక కార్యక్రమాలు,క్రీడలు



**ఎమ్మిగనూరు క్రైం జనవరి 13 ప్రభాతవార్త:** కొలిచే వారికి కొంగుబంగారం.కోరిన కోరిక తీర్చుతూ..కులమతాలకు అతీతంగా పూజలం దుకుంటున్న ప్రజల ఆరాధ్యదైవం శ్రీనీలకంఠేశ్వరుని మహరథోత్సవం ఈనెల 15వ తేదిన కన్నుల పండువగా జరుగనుంది. రథోత్సవానికి పట్టణ, గ్రామీణ ప్రాంతాల భక్తులే కాక ఆంధ్ర, తెలంగాణ, మహారాష్ట్ర, తమిళనాడు, కర్ణాటక ప్రాంతాల నుండి లక్షలాధి భక్తులు తరలివస్తారు. శ్రీనీలకంఠేశ్వర స్వామి జాతర ఇక్కడ నెలరోజుల పాటు జరుగుతుండటం విశేషం. పట్టణంలో జరుపుకునే అత్యంత ప్రీతికరమైన ఉత్సవమే శ్రీనీలకంఠేశ్వరుని రథోత్సవం.

**- శ్రీనీలంకంఠేశ్వరుని చరిత్ర..!**

సుమారు నాలుగు దశాబ్దాల నుండి శ్రీనీలకంఠేశ్వర స్వామి రథోత్సవం జరుగుతున్నట్లు పెద్దలు పేర్కొంటున్నారు. ఓరోజు చేనేత కుటుంబానికి చెందిన ఓ మహిళ సేద్యం చేస్తున్నప్పుడు నాగలికి స్వామి వారి ఓ వస్తువు తగిలింది. దీనిని బయటకు తీసి చూడగా స్వామి వారి విగ్రహం బయటపడింది. ఈ విగ్రహన్ని ప్రతిష్టించి నీలకంఠేశ్వరునిగా నామకరణం చేసి పూజలు నిర్వహిస్తున్నట్లు చరి త్ర చెబుతుంది. అలాగే అప్పట్లోనే కాశీ నుంచి శివలింగాన్ని తెచ్చి ప్రతిష్టించినట్లు మరో కథ ప్రచారంలో ఉంది. నాటి నుండి భక్తులు ఇలవేల్పుగా శ్రీనీలకంఠుడు పూజలం దుకుంటున్నారు.

**- 55 అడుగుల రథం..!**

శ్రీనీలకంఠేశ్వరుని ఉత్సవాల సంధర్బంగా దశాబ్దకాలంగా ఇక్కడ రథోత్సవం నిర్వహించడం అనవాయితీగా వస్తుంది. అప్పట్లో ఈ ప్రాంతంలో పర్యటించిన వనపర్తి రాజులు (సంస్థానాధీశులు) ప్రత్యేంగా నల్లమొద్దును తెప్పించి దాదాపు 55 అడుగుల రథాన్ని తయారుచేయించారు. ఈ రథానికి ఉన్న రథ చక్రాలే 10 అడుగులు ఎత్తు ఉండటం విశేషం. రథానికి నాలుగు వైపులా పురాణగాథలను ప్రతిబింబించేలా శిల్పులు చెక్కిన దేవతా రూపాలు దర్శనమిస్తాయి. ఏన్నో ఏళ్ల కింద తయారుచేసిన ఈ రథం నేటికి చెక్కు చెదరకపోవడం విశేషం.

**-సాంస్కృతిక కార్యక్రమాలు-క్రీడలు..!**

శ్రీనీలకంఠేశ్వర స్వామి రథోత్సవాన్ని పురష్కరించుకొని పట్టణంలో అనేక సాంస్కృతిక కార్యక్రమాలు, వివిధ క్రీడలు అందరినీ అలరించనున్నాయి. అంతేకాకుండా క్రికెట్, వాలీబాల్, ఫుట్‌బాల్, కబడ్డీ పోటీలతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహిస్తారు. ఈ క్రీడా పోటీలకు వివిధ జిల్లాలకు చెందిన ఆటగాళ్లతో పాటు అంతరాష్ట్ర క్రీడాకారులు పాల్గోంటారు.



**-రైతుల సందడి..!**

జాతరలో రైతలకు ఉత్సాహ పరిచేందుకు రాష్ట్ర స్థాయి ఒంగోలు ఎద్దుల బలప్రదర్శన పోటీలు నిర్వహిస్తున్నారు. ఆంధ్ర,తెలంగాణ, కర్ణాటక ప్రాంతాల నుండి పలువురు తమ ఎద్దులను తీసుకువచ్చి బలప్రదర్శన పోటీల్లో పాల్గోంటారు. అంతేగాక సుమారు 20రోజుల పాటు ఎద్దుల అమ్మకాలు ఇక్కడ జోరుగా జరుగుతాయి. అలాగే రైతులకు అవసరమైన ఎద్దులబండ్లు, నాగళ్ల వంటి పనిముట్లు అమ్మకాలు జరుగుతాయి.

## డివిఆర్ బ్రాడ్బ్యాండ్ సంక్రాంతి సంబరాల ముగ్గుల పోటీలు



**కర్నూలు విద్య, జనవరి 13, ప్రభాతవార్త:** కర్నూలు నగరంలోని స్పోర్ట్స్ అథారిటి మైదానంలో డివిఆర్ బ్రాడ్బ్యాండ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సంక్రాంతి సంబరాల ముగ్గుల పోటీలను రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ సతీమణి టీజీ రాజ్యలక్ష్మీ ముఖ్య అతిథిగా హాజరయి ప్రారంభించారు. ఈసందర్భంగా సంక్రాంతి పర్వదినం ప్రాధాన్యతను వివరిస్తు గంగిరెద్దుల విన్యాసాలు, భోగి మంటలు హరిదాసుల కార్యక్రమం అందరిని ఆకట్టుకున్నాయి. ఈపోటీలలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని తమ అభిరుచులకు తగు విధంగా ముగ్గులు వేసి విజయవంతం చేశారు. ఈసందర్భంగా డివిఆర్ బ్రాడ్బ్యాండ్ అధినేత డి వెంకటేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్, రాష్ట్ర మంత్రి టీజీ భరత్ మార్గదర్శనంలో సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని ముగ్గుల పోటీలు ఏర్పాటు చేశామన్నారు. ఈనెల 15న జరిగే ముగ్గులపోటీల బహుమతుల ప్రధానోత్సవంలో ముఖ్యఅతిథులుగా రాజ్యసభ మాజీ సభ్యులు, మంత్రి టీజీ వెంకటేష్‌లు హాజరయి మహిళలకు బహుమతులు అందజేస్తారన్నారు. ఈముగ్గుల పోటీల్లో 1000 మంది మహిళలు పాల్గొన్నారని పాల్గొన్న ప్రతి ఒక్కరికి మూడు లీటర్ల రైస్ కుక్కర్ అందజేస్తామన్నారు. పోటీల్లో ప్రతిభ కనబరిచిన వారికి మొదటి బహుమతి ఓపెన్ ప్లాట్, రెండవ బహుమతిగా ఈబైక్, మూడో బహుమతిగా సోఫాసెట్, నాల్గవ బహుమతిగా పావు కిలో వెండితో పాటు మరో 30 బహుమతులు అందజేసామన్నారు. అనంతరం డివిఆర్ సిటి డిజిటల్ జనరల్ మేనేజర్ ఎస్ కె మహేష్ మాట్లాడుతూ ఏ కార్యక్రమం చేపట్టిన సక్సెస్‌ఫుల్‌గా చేయడం డివిఆర్ గ్రూప్‌సంస్థల అధినేత డి వెంకటేశ్వర్‌రెడ్డికే సాధ్యమన్నారు.

## బసలదొడ్డి రేషన్‌షాపు తనిఖీ..

- 2క్వింటాళ్ల బియ్యం,30కేజీల చక్కెర స్టాక్ వ్యత్యాసం
- డీలర్ కృష్ణారెడ్డిపై కేసు నమోదు
- డిప్యూటీ తహశీల్దార్ మహేష్,ఆర్ఐ జెర్మియా



**పెద్దకడుబూరు,జనవరి 13,ప్రభాతవార్త** మండల పరిధిలో బసలదొడ్డిలో గ్రామంలో రేషన్‌షాపు నంబర్-13ను సోమవారం సివిల్ సప్లయ్ డిప్యూటీ తహశీల్దార్ మహేష్,ఆర్ఐ జెర్మియాలు ఆకస్మికంగా తనిఖీ చేశారు. రేషన్‌షాపులో ఉన్న బియ్యం,చక్కెర స్టాక్‌ను పరిశీలించారు. ప్రభుత్వం ఇచ్చిన అలర్ట్‌మెంట్‌కు రేషన్‌షాపులో ఉన్న స్టాక్‌కు 2క్వింటాళ్ల బియ్యం,30కేజీల చక్కెర వ్యత్యాసం ఉందని దీనిపై రేషన్ డీలర్ కృష్ణారెడ్డిని ప్రశ్నిస్తే సరైన సమాధానం ఇవ్వకపోవడంతో డీలర్ కృష్ణారెడ్డిపై కేసు నమోదు చేసినట్లు వారు విలేకర్లకు తెలిపారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం రేషన్‌షాపును నడపాలని ప్రజలకు అందించే నిత్యావసర సరుకులు ఎప్పటికప్పుడు పంపిణీ చేయాలని అలాకాకుండ ప్రజలకు సరిగా అందించకుండ సరుకులను పక్కదారి పట్టిస్తే చర్యలు తప్పవని డీలర్లను హెచ్చరించారు.

## సంక్రాంతితో పల్లెల్లో సందడి వాతావరణం

: ఎమ్మెల్యే గిత్తా జయసూర్య



**నందికొట్కూరుటౌన్, జనవరి 13, ప్రభాతవార్త :** సంక్రాంతి పండుగ రాకతో పల్లెల్లో సందడి వాతావరణం నెలకొంటుందని నందికొట్కూరు నియోజకవర్గ ఎమ్మెల్యే గిత్తా జయసూర్య అన్నారు. మండలంలోని తన స్వగ్రామమైన అల్లూరులో సంక్రాంతి పండుగ సందర్భంగా బోగి పండుగ రోజు నిర్వహించిన కబడ్డీ పోటీలను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో జయసూర్య మాట్లాడుతూ ప్రతి పండుగకు ఒక ప్రత్యేకత ఉన్నట్లు అన్ని పండుగల్లో కంటే సంక్రాంతి పండుగకు ఒక విశిష్టత ఉందన్నారు. మూడు రోజుల పాటు జరుపుకునే ఈ పండుగకు ఎక్కడో విదేశాల్లో పని చేసే వారు కూడా తమ స్వగ్రామాలకు చేరుకుని కుటుంబ సభ్యులు, స్నేహితులతో సంక్రాంతి పండుగను జరుపుకుంటార న్నారు. సంవత్సరానికి ఒక సారి ఈ పండుగ సందర్భంగా ఎక్కడెక్కడో సెటిల్ అయిన వారు సైతం పుట్టి పెరిగిన గ్రామంలో చిన్ననాటి మిత్రులతో పండుగను జరుపుకునేందుకు రావడంతో పల్లెల్లో ఎక్కడ చూసినా సందడి నెలకొంటుందన్నారు. దీనికితోడు పల్లెల్లో ఈ పండుగకు పలు పోటీలు నిర్వహించడం అనవాయితీగా వస్తుందన్నారు. గ్రామాల్లో నిర్వహించే పోటీల్లో క్రీడాస్ఫూర్తిని చాటాలని క్రీడాకారులకు ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణకొట్కూరు ఎస్ఐ తిరుపాలు గ్రామ సర్పంచ్ చిన్న నాగలక్ష్మయ్య, నాయకులు శ్రీనివాసులు, పురుషోత్తంరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## నిజాలను నిర్భయంగా రాసే పత్రిక వార్త

- బీసీ ఇందిరారెడ్డి



**బనగానపల్లెరూరల్, జనవరి13, ప్రభాతవార్త:** ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఉంటూ నిజాలను నిర్భయంగా రాసే పత్రిక వార్త అని రాష్ట్ర రోడ్లు, భవనాలు, మౌలిక సదుపాయాలు మరియు పెట్టుబడుల శాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి సతీమణి, రాష్ట్ర థాయ్‌బాక్సింగ్ చైర్‌పర్సన్ బీసీ ఇందిరారెడ్డి అన్నారు.సోమవారం స్థానిక మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి స్వగృహంలో బీసీ ఇందిరారెడ్డి వార్త 2025 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆమె ఆవిష్కరించారు. బీసీ ఇందిరారెడ్డి మాట్లాడుతూ ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వం, అధికారుల దృష్టికి తీసుకువెలుతూ వాటి పరిష్కారానికి కృషి చేస్తుందని ఆమె అన్నారు. అక్రమాలను వెలుగులోకి తేస్తూ నిజాలను నిర్భయంగా రాస్తూ ప్రజల మన్ననలను పొందుతుందన్నారు. భవిష్యత్తులో కూడా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చి వాటి పరిష్కారానికి తనదైన శైలిలో కృషి చేయాలని ఆమె ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నంద్యాల పార్లమెంట్ వాణిజ్య విభాగం అధ్యక్షులు టంగుటూరి శీనయ్య, టీచర్ నాగరాజు, టీచర్ ప్రతాప్, మల్లారెడ్డి, కోడి నాగేష్‌బాబు, లాయర్ నాగేంద్రారెడ్డి, యనకండ్ల ఖాదర్, కాసుల జంగంశెట్టి, భరతుడు, వార్త రిపోర్టర్ జి.వి.సుబ్బయ్య, యాగంటిపల్లె సుధాకర్, ఎర్రబోలు పవన్ కుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## భూ సమస్యలు పరిష్కారమయ్యేనా..!

- రెవెన్యూ సదస్సుల్లో భారీగా వచ్చిన అర్జీలు
- అర్జీలను పరిష్కరించని అధికారులు
- ఆందోళన చెందుతున్న రైతులు



**హాలహర్వి, జనవరి13, ప్రభాతవార్త;** భూ సమస్యల పరిష్కారం కోసం గత యేడాది డిసెంబర్‌లో నిర్వహించిన రెవెన్యూ సదస్సుల్లో నియోజకవర్గంలో ఆయా గ్రామాల నుంచి భూ సమస్యల పరిష్కారం కోసం అర్జీలు కుప్పలు తెప్పలుగా వచ్చాయి. అయితే రెవెన్యూ సదస్సుల్లో ఇచ్చిన అర్జీలు ఇంతవరకు పరిష్కారంకాలేదని రైతులు ఆందోళన చెందుతున్నారు. రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన అర్జీలను అధికారులు ఏ మేరకు పరిష్కరిస్తారన్నది ప్రశ్నార్థకంగా మారింది. ఆలూరు నియోజకవర్గంలోని ఆలూరు, హాలహర్వి, ఆస్పరి, హొళగుంద, దేవనకొండ, చిప్పగిరి మండలాల్లో అధికారులు గతేడాది డిసెంబర్‌లో రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. అయితే రెవెన్యూ సదస్సుల్లో భూ సమస్యల పరిష్కారం కోసం నియోజకవర్గవ్యాప్తంగా ఆరు మండలాల్లో దాదాపు 300కు పైగా అర్జీలు వచ్చాయి. ఆ అర్జీలకు ఇంతవరకు ఎలాంటి పరిష్కారమార్గం అధికారులు చూపించడం లేదని ఐతులు వాపోతున్నారు. రెవెఊన్య సదస్సుల్లో ఆలూరు మండలంలోని 650, హాలహర్విలో 450, హొళగుందలో 230, చిప్పగిరిలో 245, ఆస్పరిలో 620, దేవనకొండలో 875 దరఖాస్తులు వచ్చాయి. నియోజకవర్గంలో ఆయా మండలాల తహసీల్దార్‌లు ఆయా గ్రామాల పరిధిలో ఉన్న వీఆర్వోల ద్వారా రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన అర్జీలను పరిష్కరించాల్సి ఉంది. అయితే రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన అర్జీలపై అధికారుల ఊసే ఎత్తడంలేదని రైతులు విమర్శిస్తున్నారు. నియోజకవర్గంలోని ఆయా మండలాల్లో రైతులు తాము రెవెన్యూ సదస్సుల్లో భూ సమస్యలు పరిష్కారం కోసం పెట్టుకున్న అర్జీలు పరిష్కరించాలని ప్రతిరోజూ తహసీల్దార్ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నా అధికారులు మాత్రం తమ సమస్యలను పట్టించుకోకుండా నిర్లక్ష్య సమాధానం చెబుతున్నారని రైతులు వాపోతున్నారు. గ్రామసభలో అర్జీలు తీసుకున్నారు. అయితే అధికారులు క్షేత్రస్థాయిలో వెళ్లి రెవెన్యూ అధికారులు పరిశీలన చేయాల్సి ఉంది. అయితే అధికారులు పట్టించుకోవడంలేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. నియోజకవర్గంలో ఆయా మండలాల్లో దీర్ఘకాలిక భూ సమస్యలు చాలా ఉన్నాయి. భూమి సరిహద్దులు, ఆన్‌లైన్‌లో ఇంకొకరి పేర్లు ఉన్నటి వంటి సమస్యలు అసైన్డ్ భూములు, భూ ఆక్రమణలు, సర్వే నంబర్‌లు తారుమారు, మరి కొంతమంది సాగులో ఒకరు, ఆన్‌లైన్‌లో ఇంకొకరు పేర్లు తదితర సమస్యలతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. రెవెన్యూ సదస్సుల్లోనైనా తమకు పరిష్కారమార్గం దొరుకుతుందని రైతులు ఎదురు చూస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన అర్జీలను త్వరగా పరిష్కరించాలని రైతులు కోరుతున్నారు.

**భూ సమస్యలు పరిష్కరించాలి**

**- తిమ్మప్ప, రైతు, నిట్రవట్టి గ్రామం**



గత యేడాది డిసెంబర్‌లో జరిగిన రెవెన్యూ సదస్సుల్లో నేను నా భూమిని పరిష్కరించాలని అధికారు లకు అర్జీ ఇచ్చాను. ఇంతవరకు పరిష్కారం కాలేదు. కార్యాలయంలో అధికారులను అడిగినా సరిగా స్పందించడం లేదు. మా బాధలు ఎవరికి చెప్పకోవాలి.

**అర్జీలు ఎప్పుడు పరిష్కారమవుతాయో..**

**- యల్లప్ప, రైతు, గూళ్యం గ్రామం**



రెవెఊన్య సదస్సుల్లో ఇచ్చిన అర్జీలు ఎప్పుడు పరిష్కారమవుతాయో తెలియదు. రెవెన్యూ సదస్సుల్లోనే కాదు ప్రతి సోమవారం జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదికలో కూడా అర్జీలు ఇచ్చాము. ఒక్కటి కూడా పరిష్కారం కాలేదు.

**వేగవంతంగా పరిష్కరిస్తాం**

**- లక్ష్మి, డిప్యూటీ తహసీల్దార్**

రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన అర్జీలను వేగవంతంగా పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం. ఆయా గ్రామాల నుంచి వచ్చిన అర్జీలను ఆయా గ్రామాల పరిధిలో ఉన్న వీఆర్‌వోలకు అర్జీలు పరిశీలించాలని ఆదేశాలు జారీ చేశాం. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన ప్రతి అర్జీని పరిశీలించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం.



## వసూళ్ల జాతర..?

- చందాల కోసం చోటా నేతల ఒత్తిళ్లు
- క్రీడల పేరుతో లక్షల్లో వసూళ్లు చేశారా..?
- బెంబేలెత్తుతున్న ఎమ్మిగనూరు వ్యాపారులు

**శ్రీనీలకంఠేశ్వర స్వామి జాతర పేరిట విరాళాల దందా మొదలైంది. జాతర నిర్వహణకు, వివిధ క్రీడలకు భారీగా చందాలివ్వాలంటూ పలువురు చోటా నేతలు ఒత్తిళ్లు తెస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. చందాలు ఇచ్చేందుకు నిరాకరించే వారిని పరోక్షంగా బెదిరిస్తున్నట్లు సమాచారం. దీంతో సామాన్య ప్రజలతో పాటు వ్యాపారులు సైతం బెంబేలెత్తి పోతున్నారు.**

**ఎమ్మిగనూరు క్రైం జనవరి 13 ప్రభాతవార్త:** ఈనెల 15వ తేదిన నిర్వహించే శ్రీనీలకంఠేశ్వర స్వామి జాతరను ఏటా భక్తులు సంప్రదాయ బద్ధంగా జరుపుకుంటారు. జాతర ఉత్సవాల నిర్వహణకు దేవదాయ శాఖాధికారులు ఆలయ కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. కర్నూలు జిల్లా నుంచే కాకుండా ఆంధ్ర,తెలంగాణ,కర్ణాటక ప్రాంతాల నుండి భక్తులు హాజరయ్యే వీలున్నందున భారీ ఎత్తున జాతరను ప్రతి ఏటా జరుపుతారు. అయితే కొంతమంది చోటా నాయకులు, ఆలయ కమిటీ నిర్వాహకులు పెద్ద ఎత్తున చందాలు వసూళ్లు చేసినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీంతో ఎమ్మిగనూరులో వసూళ్ల జాతర కనిపిస్తోందనే చర్చ జోరుగా సాగుతోంది.

**- వసూళ్లపై అధికారులు స్పందించాలి..!**

మునిసిపాలిటీ బైలాస్ ప్రకారం తెరుబజారులోని తేరు డబ్బా నుండి శ్రీటోపయ్య స్వామి దేవాలయం వరకు వేసిన దుకాణాలు, ఇతర వ్యాపారుల నుండి మునిసిపాలిటీ మార్కెట్ కాంట్రాక్టర్లు, మునిసిపాలిటీ గాని ఎటువంటి జకాయితి, పన్ను వసూళ్ల చేయకూడదని నిర్దేశించినట్లు సమాచారం. కానీ కొందరు రాజకీయ చోటా నాయకుల అండతో అక్రమ వసూళ్ల చేసుకుంటున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అదేవిధంగా ఎద్దుల జాతరలో మునిసిపల్ బైలాస్ ప్రకారం ఒక్కసారి మాత్రమే జకాయితీ వసూలు చేయాలి. కానీ ఎద్దుల మార్కెట్ కాంట్రాక్టర్లు ప్రతిరోజు ఒక ఎద్దుకి వందల రూపాయలు వసూళ్ల చేస్తున్నట్లు సమాచారం. జాతరలో అక్రమ వసూళ్ల చేసే కాంట్రాక్టర్లపై అధికారులు స్పందించి వసూళ్లకు అడ్డుకట్ట వేయాలని ప్రజలు కోరుతున్నారు.

**-క్రీడల పేరుతో లక్షల్లో వసూళ్ల చేశారా..?**

ఎమ్మిగనూరు శ్రీనీలకంఠేశ్వర స్వామి జాతర సంధర్భంగా వివిధ క్రీడా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. అయితే వాటికి చందాలు ఇవ్వాలన్నది మనోభీష్టానికి సంబంధించిన అంశం. తమకున్న స్తోమతను బట్టి, వ్యాపారం బట్టీ చందాలు ఇవ్వడం జరుగుతుంది. అయితే జాతర ముసుగులో కొంతమంది చోటా నాయకులు బలవంతపు వసూళ్ల జరుగుతున్నాయని తెలుస్తోంది. ఎమ్మిగనూరు పట్టణంలో వేల సంఖ్యలో వివిధ వ్యాపార దుకాణాలు ఉన్నాయి. చిన్న చిన్న వ్యాపారుల నుండి పెద్ద మొత్తంలో ఇవ్వాలని ఒత్తిళ్ల తేవడం పట్టణంలో చర్చనీయాంశంగా మారింది. బడా వ్యాపారాలు నిర్వహించే షాపుల యజమానులందరూ నుంచి వేల రూపాయల నుంచి లక్షల వరకు డిమాండ్ చేసినట్లు సమాచారం. ప్రజా ప్రతినిధి ప్రమేయం లేకుండా ఇలా చోటా నేతలు జాతర, క్రీడల పేరుతో వసూళ్ల చేసిన సొమ్ము నిజంగానే క్రీడలు ఖర్చు చేస్తున్నారా..? లేక తమ జేబులు నింపుకుంటున్నారా..? అన్నది ప్రజల్లో అనుమానాలు వ్యక్తమౌతున్నాయి.

## ఆస్తి తగాదాలతోనే మునగ చెట్ల నరికివేత

- సీఐ రమేష్‌బాబు

**కొలిమిగుండ్ల, జనవరి13, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండల పరిధిలోని చింతలాయిపల్లె గ్రామానికి చెందిన నీలం సంజీవ కుమార్‌రెడ్డికి చెందిన 400 మునగ చెట్లను ఆదివారం నరికివేశారు. సీఐ రమేష్‌బాబు తెలిపిన వివరాల మేరకు అబ్దుల్లాపురం గ్రామంలోని 188-1బి.2.3లో సుమారు 3.65ఎకరాల్లో నీలం సంజీవ కుమార్ గుత్తకు తీసుకుని మునగ చెట్లను సాగు చేస్తున్నారు. వాస్తవానికి పైన తెలిపిన సర్వే నంబర్ భూమి తమకే చెందిందని చింతలాయిపల్లె గ్రామానికి చెందిన దూదేకుల దస్తగిరి నంద్యాల అడిషన్ సీనియర్ సివిల్ కోర్టును ఆశ్రయించగా సదరు కోర్టు పైన తెలిపిన సర్వే నంబర్‌లోని భూమి దూదేకుల దస్తగిరికి చెందిందని సంజీవ కుమార్‌కు గుత్తకు ఇచ్చిన వ్యక్తుల సేల్ డీడ్ చెల్లదని రద్దు చేస్తూ 29/6/2021లో ఉత్తర్వులు జారీ చేస్తూ సదరు పొలంను దూదేకుల దస్తగిరికి అప్పగిస్తూ గౌరవ కోర్టు అబ్దుల్లాపురం గ్రామంలో 6/10/2024వ తేదిన దండోరా చాటింపు వేశారు. కాని నీలం సంజీవ కుమార్‌రెడ్డి సదరు పొలంను దూదేకుల దస్తగిరికి అప్పగించకుండా తానే సాగు చేస్తున్నాడనే ఉద్దేశ్యంతో తమ పొలం తమకు తిరిగి రాదనే ఉద్దేశ్యంతో దూదేకుల దస్తగిరి మరియు ఆయన కుటుంబ సభ్యులు దూదేకుల సిద్దయ్య, దూదేకుల వీరబ్రహ్మాయ్య, దూదేకుల వీర సిద్దయ్య, జంగాలపల్లె సుబ్బరాయుడు, జంగాలపల్లె ఉసేన్‌బీ అనే వ్యక్తులు పైన తెలిపిన సర్వే నంబర్ గల భూమిలో ఉన్న మునగ చెట్లను ఆదివారం నరికివేశారని విచారణలో తేలినట్లు సీఐ రమేష్ బాబు తెలిపారు. ఇంకా విచారణ జరగాల్సి ఉందని పొలం యజమానులు ఎవరైనప్పటికి చెట్లను నరికి నష్టం చేకూర్చడం నేరం కాబట్టి చెట్లను నరికిన వారి పై కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ తెలియజేశారు. ఇందులో ఎటువంటి రాజకీయ ప్రమేయంకాని, రాజకీయపరమైన పాత్ర లేదని కేవలం వ్యక్తిగత ఆస్తి తగాదా విషయమని సీఐ తెలిపారు.

## పోలీసుల అదుపులో ఇసుక ట్రాక్టర్ లు..

కేసు నమోదు..



**మిడుతూరు జనవరి 13 ప్రభాతవార్త:** మిడుతూరు మండల పరిధిలో అక్రమంగా తరలిపోతున్న మూడు ఇసుక ట్రాక్టర్లను అదుపులోకి తీసుకున్నట్లు ఎస్సై ఓబులేసు తెలిపారు. దీంతో కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

## చాంద్‌బాషా అంతిమయాత్రలో పాల్గొన్న భూమా విఖ్యాత్‌రెడ్డి



**ఆళ్లగడ్డ, జనవరి 13, ప్రభాతవార్త:** ఆళ్లగడ్డ మండలం కోట కందుకూరు గ్రామానికి చెందిన టిడిపి నాయకుడు, మాజీ జడ్పీటిసి సుద్దపల్లె చాంద్‌బాషా ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెంది విషయం విధితమే. సోమవారం కోటకందుకూరు గ్రామంలో చాంద్ బాషా పార్థివదేహానికి ఆళ్లగడ్డ టిడిపి యువ నాయకుడు భూమా జగత్ విఖ్యాత్‌రెడ్డి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. తదుపరి అంతిమయాత్రలో పాల్గొని స్వయంగా పాడే మోశారు. అనంతరం కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి భూమా కుటుంబం ఎల్లవేళలా అండగా నిలుస్తుందని హామీ ఇచ్చారు.

## బతుకు బండి సాగాలంటే..వలసబాట పట్టాలి



**కొత్తపల్లె, జనవరి 13, ప్రభాతవార్త:** బతుకు బండి సాగాలంటే వలసబండి కదలాల్సిందేనని గ్రామాల్లో కూలీలు అవేదన వ్యక్తం చేస్తున్నారు. కొత్తపల్లి మండలంలోని గువ్వలకుంట్ల, వీరాపురం, ముసలిమడుగు, సింగరాజుపల్లి, కొక్కెరంచ, ఎదరుపాడు గ్రామాల నుండి అనేక కుటుంబాలు వలసబాట పట్టాయి. ప్రకాశం జిల్లాలో పండుమిర్చి కోసేందుకు కూలీ పనులకు వెళ్తున్నారు.దీంతో గ్రామాల్లోని ఇళ్లు ఖాళీ కావడంతో గ్రామాల్లో ఆ కాలనీలన్ని నిర్మానుష్యంగా మారాయి. పనులు లేక వలసబాట తప్పడం లేదని కూలీలు అవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఏడాది అకాల వర్షాలతో పంటలు తీవ్రంగా దెబ్బతిన సరైన పనులు లేకపోవడంతో ప్రకాశం జిల్లాలో దినసరి వేతనం రూ.400 నుంచి రూ.500లు వుండడంతో గ్రామాల్లోని కూలీలు తరలివెళ్తున్నారు. కొంతమంది బడిఈడు పిల్లలు కూడ కూలీ వస్తుందని పిల్లలను కూడ తీసుకెళ్లారు. దాంతో చిన్నారులు బడికి దూరం అవుతున్నారు. వృద్దులను ఇళ్ళవద్దనే వదలి వెళ్లడంతోవారి బోగోలు చూసేవారు లేక ఇబ్బందులుపడుతున్నారు. సరైన ఉపాధి అవకాశాలు లేకపోవడంతో పేదరికంతో చేసేది ఏమిలేక ప్రతిఏడాది వలస తప్పడం లేదని కూలీలు అవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం స్పందించి ఈగ్రామాలపై దృష్టిసారించి ప్రత్యేక ఉపాధి అవకాశాలు కల్పించాలని వలస కూలీలు కోరుతున్నారు.

## శారీరక శ్రమను పెంచే క్రిడాలు అడాలి

: సిఐ ప్రసాదరావు



**శ్రీశైలంప్రాజెక్టు,జనవరి13,ప్రభాతవార్త :** సంక్రాంతి పండుగ సందర్భంగా యువత శారీరక శ్రమను పెంచే క్రిడాలు అడాలని శ్రీశైలం ఒకటవ పట్టణ సిఐ జి.ప్రసాదారావు యువతకు పిలుపునిచ్చారు.నంద్యాల జిల్లా ఎస్పి అధిరాజ్‌సింగ్ రాణా ఐపిఎస్ ఆదేశాల మేరకు జిల్లాలో జూదం,కోడిపందేలు, వంటి క్రిడాలు దకూడాని తెలిపారు.జూదం,కోడిపందేలు వంటి క్రీడల్లో పాల్గోంటే చట్ట ప్రకారం క్రిమీనల్ చర్యలు తీసుకోవడం జరుగుతుందని చెప్పారు. పండుగ నేపధ్యాంలో సంప్రదాయ క్రీడలకు మొగ్గు చూపాలని, కుటుంబ సభ్యులతో ఆనందంగా సంక్రాంతి పండుగ గడుపుకోవాలని కోరారు.

## సామాన్య ప్రజలపై విద్యుత్ చార్జీలు సరికాదు..

**పత్తికొండ,జనవరి 13,ప్రభాతవార్త** సామాన్య ప్రజలపై విద్యుత్ చార్జీల భారం వేయడం సరికాదని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామచంద్రయ్య అన్నారు. సోమవారం సిపిఐ మహిళా కమిటీ ఆధ్వర్యంలో పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించాలని స్థానిక అంబేద్కర్ సర్కిల్ నందు విద్యుత్ జీఓ పత్రాలను భోగి మంటల్లో కాల్చి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నబీరసూల్,పట్టణ కార్యదర్శి రామాంజనేయులు, జిల్లా సమితి సభ్యులు సురేంద్రకుమార్,కృష్ణయ్య,మహిళా సమాఖ్య నాయకురాలు జయలక్ష్మి,చంద్రమ్మ,సాలమ్మ,రామాంజినమ్మ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా అంబాభవాని (బగళాంబ) దేవి రథోత్సవం.



**అర్లబండ(కోసిగి), జనవరి 13, ప్రభాతవార్త** కోసిగి మండల పరిధిలోని అర్లబండ గ్రామంలో సోమవారం సాయంత్రం బగళాంబదేవి (అంబాభవాని) రథోత్సవం కన్నుల పండువగా జరిగింది.. ఉదయం నుండే మఠం పీఠాధిపతులు శ్రీ మర్రిస్వామి తాత, అంబాభవాని అమ్మ వారికి క్షీరాభిషేకం, జలాభిషేకం చేసి ఆకుపూజతో నైవేద్యం అర్చన నిర్వహించి భక్తులకు అన్నదానం చేసారు. సాయంత్రం ప్రజలు, భక్తులు, జయ జయ ధ్వనులు పలుకుతుండగా వెండికొండ దిగువ ప్రాంతంలో ఉన్న తేరు మైదానంలో రథోత్సవం కొనసాగింది. ఈ సందర్భంగా కోసిగి ప్రజలే కాక, కర్ణాటక, మహారాష్ట్రలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని భక్తి శ్రద్దలతో కొలిచారు. అంతకు ముందుగా మధ్యాహ్నం మండల వైకాపా ఇంచార్జ్ మురళీమోహన్‌రెడ్డి, నాయకులు ఎంపీపీ లవకుశ ఈరన్న, బెట్టప్పగౌడ్, మహంతేష్‌స్వామి, నాడుగేని నాగరాజు, బుల్లి నరసింహులు,దొడ్డి నరసన్న, కాల్వ లక్ష్మయ్య, బండ్ల గోవిందు రజితాద్రిపై ఉన్న అమ్మవారిని దర్శించి ప్రత్యేక పూజలు చేసారు. ఈ సందర్భంగా మఠం పీఠాధిపతి మర్రిస్వామి తాత వారిని అక్షింతలతో దీవించి ఆశీస్సులిచ్చారు..అలాగే మాజీ సర్పంచ్ గౌళ్ల పక్కీరమ్మ, వైకాపా గ్రామ నాయకులు గౌళ్ల పరుశురామ్, కాసీమ్, వెంకటేశ్‌లు వైకాపా నాయకులకు శాలువలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు.. ఈ రథోత్సవం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా సిఐ మంజునాథ్ ఆధ్వర్యంలో ఎస్ఐ చంద్రమోహన్ పోలీసు బందోబస్తును నిర్వహించారు..